



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 4 డిసెంబర్ 2025 13 పేజీలు


# లీగల్ మెట్రాలజీ సిబ్బందికి ఎందుకింత లేజి..?



సూర్య జగిత్యాల ప్రతినిధి

నిత్య జీవితంలో ప్రజలు వినియోగించే దాదాపు ప్రతి రంగంలో కీలకమైన లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్‌లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఆ శాఖ కార్యాలయం కూడా ఒకటి ఉందా అన్న సందేహాలు వ్యక్తం అయ్యే విధంగా లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. కార్యాలయం ఎప్పుడు తెరుచుకుంటుందో, కార్యాలయ పని వేళలు ఏమిటో, అసలు జిల్లా అధికారి ఎవరో అనే ప్రశ్నలకు సమాధానం చెప్పే నాధులు కరువయ్యారు. ఈ క్రమంలో రిపేరర్ల పేరుతో ప్రైవేటు వ్యక్తులు వ్యాపార, వర్తక, వాణిజ్య రంగాలపై పెత్తనం చలాయిస్తున్నారు. వారి నుండి అందిన కాడికి దండుకుంటున్నారు. రిపేరర్ లు వ్యాపారస్థుల నుండి దండుకునే కాసులలో వాటాలు ఎవరెవరికి చేరుతాయో అనే గుసగుసలు జిల్లాలో వినిపిస్తున్నాయి. 2లో

- మిట్ట మధ్యాహ్నానికి కూడా తెరుచుకొని కార్యాలయం
- పత్తాలేని సిబ్బంది
- పట్టించుకొని అధికారులు

## దివ్యాంగులకు అండగా ఉంటాం

- ఉన్నత చదువులు చదివేలా సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తాం
- ఐదు శాతం ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తాం
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని..వారు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఉన్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా (మిగతా 2లో)





## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



## నామినేషన్ల స్వీకరణ పకడ్బంధీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



సూర్య జగిత్యాల ప్రతినిధి

గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి 6 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్ 119 స్థానాలకు, 1,088 వార్డు స్థానాలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం, చిల్వకోడూర్, (మిగతా 2లో)

# లీగల్ మెట్రాలజీ సిబ్బందికి ఎందుకింత లేజీ..?

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇక్కడ దీర్ఘకాలంగా కొనసాగుతున్న జిల్లా అధికారి శాఖాపరమైన పర్యవేక్షణను గాలికొదిలేశారని, దీంతో జిల్లాలో తూనికలు కొలతల శాఖలో ఏమైనా ఫిర్యాదు చేయాలంటే కష్టం అవుతుందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వినియోగదారులు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో ఓ పురాతన, శిథిలావస్థలో భారంగా నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ కార్యాలయానికి బుధవారం మిట్ట మధ్యాహ్నం వెళ్లగా కార్యాలయం మూసి వేసి ఉందని తెలిపారు. ఇక్కడ రెండు గదుల్లో కార్యాలయ లావాదేవీలు నిర్వహిస్తుంటారు. ఒక గదిలో జిల్లా అధికారి, మరో గదిలో సిబ్బంది ఉంటారు. ఈ రెండు గదులు తెరిచి ఉంచే సమయాలు తక్కువే అని పలువురు పెదవి విరుస్తున్నారు. కార్యాలయం మిట్ట మధ్యాహ్నం కూడా తెరుచుకోక పోవడానికి గల కారణాలను కార్యాలయ ఉద్యోగి శ్రీనివాస్ ను ఫోన్ లో వివరణ కోరగా తాను కరీంనగర్ కు రిపోర్ట్ లు సమర్పించడానికి వెళ్లానని, మరో ఉద్యోగి సెలవులో ఉందన్నారు. జిల్లా అధికారికి మరో జిల్లా ఇంచార్జి బాధ్యతలు ఉన్నాయని తెలిపారు. అయితే కీలకమైన లీగల్ మెట్రాలజీ శాఖలో సిబ్బంది



ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు లీగల్ మెట్రాలజీ శాఖలో సిబ్బందికి పట్టిన లేజీ నెస్ కు స్వస్తి చెప్పేలా చర్యలు చేపడతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# దివ్యాంగులకు అండగా ఉంటాం

***(మొదటి పేజీ తరువాయి)***

రామచంద్రన్, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని.. నిపుణులైన అధ్యాపకులను నియమించి సైన్ లాంగ్వేజ్ ద్వారా తరగతులు బోధిస్తామని వివరించారు. దివ్యాంగులు తమలోని దివ్య దృష్టిని వృధా చేయవద్దని.. ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సు పాసుల సమస్య కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులు ఉంటున్న పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కి సూచించారు. వచ్చే ఏడాది (దివ్యాంగుల దినోత్సవం) కల్లా దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివ్య దృష్టి యూట్యూబ్ ఛానల్ ను ఆవిష్కరించారు. కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో దివ్యాంగులు పాడిన పాటను సీఎం ఆవిష్కరించినట్లు అతిథులు వివరించారు. దివ్యాంగుల శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న దివ్యాంగులలో అద్భుత ప్రతిభ ఉంటుందని వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. సైన్ లాంగ్వేజ్ లో జనగణమన పాడిన కలెక్టర్ బృందాన్ని అభినందించారు. స్కిల్ ట్రైనింగ్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. యూపీఎస్సీ వంటి ఉన్నత ఉద్యోగాల్లో దివ్యాంగులు రాణిస్తున్నారని.. చదువును నమ్ముకుని ముందుకు సాగాలని సూచించారు. వయో వృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ మన రాష్ట్రంలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం పెంచుకోవాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కలెక్టర్ చేపడుతున్న చర్యలను అభినందించారు. దివ్యాంగుల కోపరేటివ్ చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులతో ఇప్పటికీ స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. 40 శాతం వైకల్యం ఉన్న పరికరాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని డిసిబిసి భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అతిథులను అధికారులు, సంక్షేమ సంఘం నాయకులు సన్మానించారు. సందర్భంగా దివ్యాంగులైన విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూప రాణి, అధికారులు, వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

**- బాలుడి కుటుంబానికి అండగా ఉంటాం**

హైదరాబాదులో వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అతని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, మా శాఖ ద్వారా మెరుగైన వైద్య సేవలు, అది చదువు బాధ్యతలు చూస్తామని హామీ ఇచ్చారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా



సత్పతి మాట్లాడుతూ మొదటి విడతలో 92 సర్పంచ్ స్థానాలకు 730 నామినేషన్లు, 866 వార్డు సభ్యుల స్థానాలకు 2174 నామినేషన్లు దాఖలు అయ్యాయని చెప్పారు. రెండో విడతలో 113 సర్పంచ్ స్థానాలకు 888, 1046 వార్డు సభ్యుల స్థానాలకు 3056 నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. నామినేషన్ వేయని సర్పంచ్ లేదా వార్డు సభ్యుల స్థానాలు ఇప్పటి వరకు లేవని తెలిపారు. 125 వార్డు స్థానాలకు ఒకే ఒక నామినేషన్ దాఖలు అయినట్లు వెల్లడించారు. 2946 పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలిపారు. 19 శాతం పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైన గుర్తించి పటిష్ట బందోబస్తుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 635 మందిని బైండోవర్ చేశామని, 33 లైసెన్స్ తుపాకులను డిపాజిట్ చేసుకున్నామని వివరించారు. ఇప్పటివరకు 70 అక్రమ మద్యం కేసులు, ఎన్ డి పి ఎస్ చట్టం కేసు ఒకటి నమోదైనట్లు వెల్లడించారు. గ్రామ పోలీసు అధికారులను కేటాయించి క్షేత్రస్థాయిలో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, సిపితో పాటు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వర్లు, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ పకడ్బంధీగా నిర్వహించాలి

***(మొదటి పేజీ తరువాయి)***

తిరుమలాపూర్ గ్రామాల్లో పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్శనలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, గొల్లపెల్లి, పెగడపెల్లి ఎమ్మార్వోలు మాజీద్, ఆనంద్ కుమార్, ఎంపీడీవోలు రవీందర్, ప్రేమ్ సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో రెండవ విడత 7 మండలాల్లో 144 గ్రామ పంచాయతీ ఎన్నికలకు 1276 వార్డు స్థానాలకు చివరి రోజు సర్పంచ్ స్థానాలకు 941, వార్డు మెంబర్ స్థానాలకు 2927 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. సర్పంచ్ స్థానాలకు బీర్పూర్ : 85, జగిత్యాల అర్బన్ : 37, జగిత్యాల రూరల్ : 179, కొడిమ్యాల : 165, మల్యాల : 151,
రాయికల్ : 205, సారంగాపూర్ : 119 నామినేషన్లు వేశారన్నారు. వార్డు మెంబర్ స్థానాలకు బీర్పూర్ : 275, జగిత్యాల అర్బన్: 117, జగిత్యాల రూరల్ : 550,
కొడిమ్యాల : 509, మల్యాల : 526, రాయికల్ : 598, సారంగాపూర్ : 352 నామినేషన్ లు వచ్చినట్లు తెలిపారు.

## అంధుల పాఠశాల విద్యార్థినితో కలిసి పాట పాడిన కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అంధుల పాఠశాల విద్యార్థిని సింధుశ్రీతో కలిసి ప్రేరణాత్మక గీతాన్ని పాడి దివ్యాంగులలో స్ఫూర్తినింపారు. సినీ గేయ రచయిత చంద్రబోస్ రాసిన "ఆరాటం ముందు ఆటంకం ఎంత?" పాటను ఇద్దరూ ఆలపించగా, దీనిని కలెక్టర్ యూట్యూబ్‌లో పోస్టు చేశారు. గతంలో ఓ కార్యక్రమంలో సింధుశ్రీ గానం చూసి ఆమె ప్రతిభకు ఆకర్షితులైన కలెక్టర్, కలిసి పాట పాడేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. కరీంనగర్ అంధుల పాఠశాల మ్యూజిక్ టీచర్ సరళ, మ్యూజిక్ డైరెక్టర్ కేబీ శర్మ పర్యవేక్షణలో రికార్డింగ్ పూర్తయింది. ఆడపిల్లల రక్షణపై కలెక్టర్ పాడిన "ఓ చిన్నీ పిచుక" పాటకు గతంలో వచ్చిన ఆదరణ మరోసారి గుర్తు చేసింది.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన అధికారులు

**సూర్య హుజురాబాద్ రూరల్**



3వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ మండలంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను బుధవారం ఎన్నికల జిల్లా పరిశీలకులు వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలు ఉండగా వాటి నామినేషన్లు స్వీకరించడానికి ఆరు క్లస్టర్లను అధికారులు ఏర్పాటు చేశారు. కాగా బుధవారం మండలంలోని సింగాపూర్, చెల్పూర్, సిర్సపల్లి క్లస్టర్లను ఆయన పరిశీలించి నామినేషన్ల తీరును, పోటీ చేసే అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట హుజురాబాద్ ఎంపీడీవో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునీత, ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా పెద్ద పాపయ్యపల్లి క్లస్టర్ కేంద్రాన్ని స్టాటిక్ సర్వేలెన్స్ టీం సభ్యులు సందర్శించారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 4 డిసెంబర్ 2025



# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

**- త్వరలో యూడీఐడీ కేంద్రం సేవలు అందుబాటులోకి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**
**- ఆటల పోటీల నిర్వహణ, బ్యాంక్ లింకేజ్ రుణాల అందజేత**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీల కార్యక్రమం బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని, ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సెర్ప్ ఆధ్వర్యంలో త్వరలో యూడీఐడీ కేంద్రం అందుబాటులోకి రానున్నదని తెలిపారు. దానిలో పూర్తిస్థాయిలో సేవలు అందుతాయని పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ సేవలు సైతం త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. రెగ్యులర్‌గా శిబిరాలు నిర్వహిస్తూ అలింకో ద్వారా సహాయ ఉపకర ణాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వికలాంగుల సంఘానికి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో 8 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణం పత్రాన్ని ఆ సంఘం బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిష నర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు




# చోరీకి గురైన ఫోన్లను బాధితులకు అప్పగించిన జిల్లా ఎస్పీ

**- వినియోగదారులు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ను సద్వినియోగం చేసుకోవాలి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 83 శాతం మొబైల్ ఫోన్ల రికవరీ - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మొబైల్ ఫోన్ పోయినా,చోరికి గురైనా కేంద్ర ప్రభుత్వ సిఈఐఆర్ వెబ్సైట్ సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసిన ఫోన్లను అప్పగించారు. జిల్లా పరిధిలో సుమారు 60 లక్షల విలువైన 65 మొబైల్ ఫోన్ లను ఎస్పీ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేమని, మన యొక్క విలువైన సమాచారం, బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్ వంటివి మొబైల్ లో సేవ్ చేసి పెట్టుకుంటున్నామన్నారు. సైబర్ నేరగాళ్లు మొబైల్ దొంగలించి,వీక్ పాస్ వర్డ్





లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారని వెల్లడించారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేంద్ర ప్రభుత్వ వెబ్సైట్ అయిన www.ceir.gov.in (CEIR) అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 2183 ఫోన్లను గుర్తించి బాధితులకి అందజేయడం జరిగిందని, మొబైల్ ఫోన్ల రికవరీ 83 శాతంగా ఉందన్నారు.ప్రజలు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్‌లను మొబైల్ షాప్‌లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని వెల్లడించారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించారు. మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## 45వ దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి

**సూర్య బోయినపల్లి**



మండలం వరదవెల్లిలోని శ్రీ దత్తాత్రేయ ఆలయంలో 45వ దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వందల చరిత్ర గలిగిన స్వయంభు దత్తాత్రేనిగా పేరుగాంచిన దత్తాత్రేయ ఆలయం శ్రీ రాజరాజేశ్వర జలా శయం మధ్యలో ఉండటంతో చుట్టూ నీరు చేరింది. దీంతో ప్రభుత్వం టూరిజం శాఖ ఆధ్వర్యంలో 5 బోట్లను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు భక్తులు బోట్లో ప్రయాణిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ రమాకాంత్‌లు ఉత్సవాల తీరును పరిశీలించారు. భక్తులకు ఎలాంటి వాంఛనీయ సంఘటన జరపకుండా ఏర్పాట్లు చేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు రత్నాకర్ శర్మ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు అఖండ దీపారాధన, కలశ స్థాపన, స్వస్తి పుణ్యావచనము, ఏకాదశ రుద్రాభిషేకం హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండవ రోజు అభిషేకములు దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా సత్య దత్త వ్రతాలు గురుపూజ హారతి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరి రోజు అభిషేకాలు సత్య దత్త వ్రతాలు గురుపూజ భజన కార్యక్రమాలతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. మూడు రోజులపాటు భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## హరితహారం చెట్ల నరికివేత

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య కోనరావుపేట**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లను పెంచి వాటిని సంరక్షించాలని కోట్లు ఖర్చు చేస్తుంటే కొందరు చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని పాడు చేస్తున్నారు. కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి ప్రధాన రహదారి వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా గతంలో రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటగా అవి ఏపుగా పెరిగి వృక్షాలయ్యాయి.ఏపుగా పెరిగిన చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసి 10 రోజులు గడుస్తున్న పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం..చిన్న కొమ్మను నరికితేనే జరిమానాలు విధించిన అధికారులు ఏకంగా పదుల సంఖ్యలో చెట్లను నరికిన పట్టించుకోక పోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి

**- నివాళులర్పించిన విశ్వకర్మబ్రాహ్మణ సంఘ సభ్యులు**

**సూర్య ముస్తాబాద్**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి. కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని పట్టణ విశ్వకర్మబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.బ్రహ్మంగారి ఆలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ..శ్రీకాంత్ చారి ఆత్మాహుతితో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ఉవ్వెత్తున లేచిందని కొనియాడారు.కార్యక్రమంలో చింతోజీ బాలయ్య, అనిల్,సతీష్,సత్యం,చింతోజీ శ్రీనివాస్,చింతోజీ కిషన్,శంకరాచారి,హన్మయ్య చారి,రవి,చింతోజీ సత్యం,చింతోజీ సంతోష్,వి.శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి మంచె రాజేశం**

**సూర్య రుద్రంగి**



నన్ను ఆదరించి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మంచె రాజేశం అన్నారు. బుధవారం రుద్రంగిలో పలు వార్డుల్లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మంచె రాజేశం మాట్లాడుతూ గ్రామంలో నిస్వార్థంగా పని చేసేందుకు ముందుకు వస్తున్నామన్నారు. గతంలో వార్డు సభ్యునిగా, ఎంపీటీసీగా అనేక అభివృద్ధి పనులను చేశానని ఈసారి తనకు ఓటు వేసి సర్పంచ్ గా అవకాశం కలిగిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోతానన్నారు. గతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నాకు కేటాయించిన బ్యాటు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న గూగు లోత్ రాఘవ ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్ జోనల్ స్థాయి అండర్ 14 ఇయర్స్ క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఎంపిక కావడం జరిగిందని ఈ నెల 5 నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడని వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ తెలిపారు. రాష్ట్ర స్థాయి కి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన

## - జగిత్యాలలో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
## - 4700 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్



**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం గా ప్రభుత్వ పాలన సాగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన 126 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నియోజ కవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు 3500 కేటాయిస్తే జగిత్యాల కు 4700 లకు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అర్బన్ హౌసింగ్ కాలనీను జగిత్యాల లో కలపడం జరిగింది గెజిట్ రావడం జరిగింది అని తెలిపారు. జగిత్యాల పట్టణం తో సమానంగా అర్బన్ హౌసింగ్ కాలని అభివృద్ధి చేస్తా అన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ, సమగ్ర జగిత్యాల అభివృద్ధి లక్ష్యం గా జగిత్యాల కు ముఖ్యమంత్రి 62 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందనీ వెల్లడించారు. జగిత్యాలలో మార్కెట్లు,వైద్యం,విద్య అభివృద్ధికి కృషి చేస్తున్నానని, పేదల సొంతింటి కల సాకారం చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కనుకనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం చేపట్టిందన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీతో పేద ప్రజల సొంతింటి కల సాకారం కోసం 4500 పైగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. 12 ఇండ్ల లబ్ధిదారులు ఒక కమిటీగా ఏర్పడి కాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారుల దృష్టికి సమస్యల విషయాన్ని తెలపాలి అని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా జరుగుతున్నాయి అని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం మద్దతు ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, డి ఈ ఆనంద్, తాజా మాజీ కౌన్సిలర్ లు, నాయకులు, తమ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

**- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత**

**సూర్య కోరుట్ల టౌన్**



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు. బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, రంగాపూర్ గ్రామం,కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంట వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు.ధాన్యం నాణ్యతను రెగ్యులర్‌గా చెక్ చేయాలని అన్నారు.రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు.హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు.రికార్డులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య,క్లస్టర్ అధికారులు,సివిల్ సప్లై అధికారులు,సెంటర్ ఇంచార్జులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కు.ని శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం (ఎన్ఎస్వి) విజయవంతం అయినట్టు మాతా శిశు సంరక్షణ అధికారి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డా. ముస్కు జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ శస్త్ర చికిత్స శిబిరంలో 71 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్టు ఆయన వివరించారు. కుటుంబ నియంత్రణ ఆవశ్యకతపై గ్రామాల్లో ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- బీజేపీ నేతల డిమాండ్**
**- మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా**
**- ప్రతి పనికి పైసలు తీసుకుంటున్నారని ఆరోపణ**


**సూర్య మెట్‌పల్లి**



మున్సిపల్ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతూ వసూళ్లు చేస్తున్న అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికేల నవీన్ లు మాట్లాడుతూ. మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ నుండి కమిషనర్ వరకు అందరూ అవినీతికి పాల్పడుతున్నారని.ప్రతి పనికి పైసలు తీసుకుంటున్నారని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, అకౌంట్ సెక్షన్‌లలో బారీగా అవినీతి జరుగుతుందన్నారు. రెవెన్యూ సెక్షన్‌లో మోటిషన్, ఇంటి నెంబర్, ఇంటి పన్నుల కేటాయింపు లో వసూళ్లకు పాల్పడుతున్నారని, మున్సిపల్ లో కొందరు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని ఉత్తర్వులు జారీ చేస్తే రెగ్యులరైజేషన్ కోసం ఓ ఉద్యోగి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపించారు. పట్టణంలో అభివృద్ధిని మరిచిన మున్సిపల్ అధికారులు అవినీతికి పాల్పడడం మాత్రం మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుడుకల రఘు, మర్రి నంద కిషోర్, ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య, బొడ్ల నగేష్, జంగుల అనిల్, జెట్టి రూపేష్, కార్యదర్శులు బోడ్ల ఆనంద్,అరిగిల రాకేష్, మొగిలిపాక రాజయ్య, కోశాధికారి తల్లోజి భాస్కర్, సీనియర్ నాయకులు తోకల సత్యనారాయణ, కొయ్యల లక్ష్మణ్, లోలపు అనిల్, కలాలి రాజారెడ్డి, బీజేవైఎం నాయకులు రమేష్ యాదవ్, కలిగోట శ్రీకాంత్, బొడ్ల గౌతం, నూనె క్రాంతి కిరణ్, భీమనాతి విజయ్, బొడ్ల రాహుల్, ప్రణయ్ గౌడ్, శంభోజి వివేక్, మహిళా నాయకురాలు సోమిడి సునీత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్యను సన్మానించిన పాషా

**సూర్య మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షుడు గాజేంగి నందయ్యను పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దిన్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు నివాసానికి వచ్చిన నందయ్యను పాషా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## ఎంసీసీ, కంట్రోల్ రూమ్ కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్,ఎంసీసీ కంట్రోల్ రూమ్ ఫిర్యాదు కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని తెలిపారు.ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ రియల్-టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను సమీక్షించారు, వాటి పనితీరు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా శాంతియుతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జనరల్ అబ్జర్వర్ కోరారు.ఈ పరిశీలనలో డిపివో రఘువరన్, నోడల్ అధికారి పి.నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా మూడవ విడత మొదటిరోజు బుధవారం నామినేషన్‌ల స్వీకరణ జరుగుతున్న నేపథ్యంలో బుగ్గారం మండల కేంద్రంతో పాటు సిరికొండ, వెల్గొండ శేకల్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడ నామినేషన్‌ల ప్రక్రియ తీరును ఆన్లైన్ డేటా ఎంట్రీనీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రక్రియను వేగవంతంగా జరుగుతున్నందుకు ఎంపిడివోను ఆ కేంద్రాల ఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలు డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను అభినందించారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎంపిడివో సుమంత్, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కాచారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత బుధవారం రోజు సందర్శించి వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రంగాపూర్‌లోని రైస్ మిల్లు ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కొనుగోలు చేసిన వరి ధాన్యాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం నాణ్యతను తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలిపారు. రైతులకు 48 గంటలలో చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షునికి ఘన సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షుడు గాజేంగి నందయ్య ను టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత బుధవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు నివాసానికి మొదటిసరిగా వచ్చిన నందయ్యకు సుజీత్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దిన్ పాషా, అన్వర్ తదితరులు ఉన్నారు.

# అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి**

అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండల ంలోని అప్పన్నపేట గ్రామంలో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేక రణ నిమిత్తం చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం బైపాస్ రోడ్డు మంజూరు



చేసిందని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.రైతుల అభ్యంత రాలను స్వీకరించి వాటిని పరిష్కరించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన పరిహా రంతో రైతులను ఒప్పించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఇన్చార్జి తహసిల్దార్ విజేందర్, సర్వేయర్ లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**సూర్య - సుల్తానాబాద్**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భ ంగా బుధవారం పట్టణం లోని మండల వనరుల కేంద్రంలో శివ్యాంగులతో కలిసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహు మతులు ప్రధానం చేసారు. అనంతరం దివ్యాంగుల తల్లిదండ్రులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హెచ్ఎం ఎస్.రత్నాకర్ రెడ్డి, టి.దివాకర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు మెరుగైన విద్యా సౌకర్యాలను కల్పిస్తూ, ఉపకర ణాలను అందిస్తున్నదని, ఫిజియోథెరపీ శిబిరములను దివ్యాంగులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ గౌసియా ఖాతున్నిసా భాను, ఐఇఆర్పి లు సత్తయ్య, కరుణశ్రీ, సీఆర్పీలు సదానం దం,రామచంద్ర, కిరణ్ కుమార్, మంజుల, ఎంఐ ఎస్ ప్రియాంక, సిసివో రజియ బేగం పాల్గొన్నారు.

## మండలంలో పంచాయతీ ఎన్నికలకు నామినేషన్లు షురూ

**- తొలి రోజు 31 సర్పంచ్, 84 వార్డు సభ్యుల నామినేషన్**

**సూర్య- సుల్తానాబాద్**




గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలలో భాగంగా మూడవ విడతలో సుల్తానాబాద్ మండలంలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు గాను తొలిరోజు మండల పరిధిలో సర్పంచ్ పదవికి 31, వార్డు సభ్యులకు 84 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అల్లీపూర్ -1, భూపతి పూర్-1 . చిన్న బొంకూరు- 1 , దేవునిపల్లి -2, దుబ్బపల్లి- 2, గర్రెపల్లి -1, గొల్లపల్లి- 1, ఇత్రాజ్ పల్లి-2 , కదంబాపూర్ -1, కాట్నాపల్లి- 2, మియాపూర్ -1, నారాయణరావు పల్లి- 1, నర్సయ్య పల్లి- 1, నీరుకుళ్ల- 6, రేగడి మద్దికుంట- 4, సుద్దాల -3, తొగర్రాయి -1 లతో పాటు 27 గ్రామపంచాయతీలలో 84 వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**- కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలో గుండేటి ఐలయ్య యాదవ్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాం తాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి ,కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు . పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరా రు.ఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గడ్డం లక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మంథని ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్ యాదవ్లు తెలిపారు. నాగేపల్లి-కొండవేన దివ్య-సుధాకర్, పన్నూరు - అల్లం పద్మ తిరుపతి, రత్నాపూర్ - పల్లె ప్రతిమ పీవీరావు, బేగంపేట్ - మంథని చంటి, నవాబ్పేట్ - గాజుల స్వరూప, లద్నాపూర్ - మేడగోని రాజన్న, ఆదివారంపేట - కాంపెల్లి మధు, లొంక కేసారం - ఎండీ. తస్లీం, జల్లారం - జూల రాజేశ్వరి రాములు (రాజారామ్ ), ముస్త్యాల - సుంకరి మహెందర్, సుందిళ్ల - గర్రెపల్లి సదానందం లను ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా ఎంపికయ్యారు.



## మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో గంగారం 8వ వార్డు సభ్యుని ఏకగ్రీవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో 8వ వార్డు సభ్యునిగా ముస్కు అంజయ్య మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో ఎనిమిదో వార్డు సభ్యుని గా అంజయ్య తో పాటు మరో ముగ్గురు పోటీలో నిలువగా వారితో మాట్లాడి సారయ్య గౌడ్ ఏకగ్రీవం చేశారు. గ్రామ రాజకీయాలలో తమకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడంతో పోటీ నుంచి తప్పుకోవడం జరిగిందని సభ్యులు తెలిపారు. ఏకగ్రీవంగా నా ఎంపిక కోసం కృషిచేసిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కు 8వ వార్డు సభ్యుడు ముసుగు అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి ,పందిళ్ళ మాజీ సర్పంచ్ పొన్నమనేని దేవేందర్ రావు, మాజీ ఎంపీటీ సీలు మొగిలి సదానందం, రావి సదానందం, సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, కొనుకటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్య క్షలు భీమెజు సురేందర్ చారి అద్వర్యం లో పెద్ద పల్లి అమరవిరుల స్థుపం వద్ద కాసోజు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి ఘన ంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామగిరి రాజమెగిలి. మండల అద్యక్షులు నరిసిహాచారి , రవి, రమేష్., శంకర్ చారి. రవిందర్ ,భస్కర్ ముక్య అతితుగా తాదురి శ్రీమాన్ నారయణ బుతగడ్డ సంపత్.బోడ్డుపల్లి శ్రీనివాస్ లు ఉన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా బాధ్యతలు చేపట్టిన మేకల అజయ్


**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



దుద్దిల్ల శ్రీధర్బాబు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్గా మేకల అజయ్ నియమితులయ్యారు.రాజ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేసిన రోజునే తమ నియామకం జరిగిందంటే ఎంతో ఆనందంగా ఉందని మేకల అజయ్ హర్షం వ్యక్తం చేశారు.తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజీరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండెటి రాజేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధులికట్ట సతీష్, 8వ కాలనీకి చెందిన అన్ని డివిజన్ అధ్యక్షులు, నాతోటి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల అజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డికి ఘన సన్మానం

**సూర్య - సుల్తానాబాద్**




పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకొని బుధవారం పట్టణంలోని శాస్త్రి నగర్ లో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ ట్రస్ట్ వ్యవసా పకులు సాయిరి మహేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రవీణ్ రెడ్డి శాలువా తో ఘనంగా సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోలం అబ్బయ్య గౌడ్, మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ ఉస్తేం గణేష్, జూపాక కుమార స్వామి, వల్స చందు పాల్గొన్నారు

# సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 7 నుండి 9 వరకు మెదక్ లో జరిగే సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె. హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, తదితరులు ప్రసంగిస్తారని అన్నారు. 1970 నుండి నేటి వరకు సిఐటియు కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకం చేస్తోందని, కార్మికుల హక్కులకై ఐక్య



పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. నయా ఉదారవాద, మత విధానాలు దూకుడుగా అమలు చేయబడుతున్న ఈ కాలంలో కార్మిక వర్గాన్ని మరింత ఐక్యపరిచి మరిన్ని పోరాటాలకి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల కారణంగా, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నాయన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వేలాది మంది ఉద్యోగులు, కార్మి కులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చిందని, ప్రజలకు, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ బిల్లును తీసు కొచ్చిందన్నారు. దేశ సహజ వనరులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ మరిన్ని సమర శీల పోరాటాలకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయా ల్సి ఉన్నదని పేర్కొన్నారు. సోషలిజం – ప్రజా స్వామ్యం, కార్మిక వర్గ విస్తృత పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, రాచపల్లి శంకర్, రత్నాకర్, చిరంజీవి, ప్రశాంత్, మొగిలి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేశవపట్నంలోని ఎస్సీ, బిసి కాలనీ భవిత కేంద్రం లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. పిల్లలకు వివిధ క్రీడలలో పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమ తులు అందజేశారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లక్ష్మీనారాయణ, కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సుభాష్ పాల్గొన్నారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రత్యేక విద్యా వన రుల బాధ్యులు (ఐఆర్పి) ఆకుల నరేందర్ మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో చదువుతున్న అంగవైకల్యంతో బాధపడు తున్న పిల్లలకు సర్వశిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వం అవసరమైన ఉపకర ణాలు అందజేస్తోందని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఎస్కార్ట్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, ఆడపిల్లలకు స్టైఫండ్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీ ఫాతిమా, సీఆర్పీ కొమురయ్య, భవిత కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జువాలాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు డాక్టరేట్ ప్రధానం

**సూర్య, జగిత్యాల అర్బన్**

జగిత్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నేదునూరి సంగీతారాణికి "గ్లోబల్ ఎన్విరా న్మెంటల్ యూనివర్సిటీ ఆఫ్ అమెరికా డాక్టరేట్ అవార్డు ను ప్రకటించి ప్రదానం చేయడం జరిగింది .గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థులను ఉన్నత స్థాయికి ప్రోత్సహిస్తూ,మహిళా సాధికారతకై తాను నిర్వహించిన పలు కార్యక్రమాలు, ముఖ్యంగా మహిళలకు ఉన్న న్యాయపర మైన హక్కుల గురించి అవగాహన కల్పించడంలో,విద్యార్థినులకు వివిధ రంగాలలో ఆర్థిక స్వావలంబనకై శిక్షణ ఇప్పించడంలో,ప్రాథమిక తరగతుల విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పైన అవగాహన కల్పించడం లాంటి తదితర రంగాలలో తను పోషించిన పాత్ర కీలకమని,ఈ డాక్టరేట్ తనకు సముచిత సత్కారమని తోటి అధ్యాపకులు అన్నారు. టీజీసీజీటీఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అభినందించారు. హుజురాబాద్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ఇందిరా దేవి,ఎస్ఆర్ఆర్ కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్, ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య,రహీం,డాక్టర్ వరప్రసాద్,జువాలజీ హెచ్ఓడి నీరజ, డాక్టర్ వాసవి,రామచంద్రం,డాక్టర్ సుజాత,డాక్టర్ జి శ్రీలత, మల్లికార్జున్, జమున ఇతర అధ్యాపక, అధ్యాపకేతర మిత్రులు,కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం డాక్టర్ సంగీతా రాణిని సత్కరించారు.



## దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి

**- జిల్లా విద్యాధికారి రాము**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**




దివ్యాంగ విద్యార్థులను ఆదరించా లని వారిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలని భారంగా భావించ కూడదని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని భవిత కేంద్రంలో అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లా డుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని అన్నారు. పి ఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థి కంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలని దివ్యాంగుల దినోత్స వం ముఖ్య ఉద్దేశం అని దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ ఈపిలు రాజేందర్, రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

వైకల్యం దేనికైనా అడ్డు రాదని నిరూపించే ఆదర్శనీయులు దివ్యంగులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్య క్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 12 మంది వృద్ధ దివ్యంగులను హరి అశోక్ కుమార్ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ర్యాంపులు వారు నడవడానికి కాదు వారికి గౌరవం కోసం నిర్మించాలన్నారు. వారు సమాజానికి ఒక ఆస్తి అంటూ వారిలో ప్రతిభను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాలన్నారు. దివ్యంగుల ఆనం దం మన ఆనందంగా భావించే రోజు వచ్చినప్పుడే అదే నిజమైన దివ్యం గుల దినోత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపా ధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతి నిధులు పూసాల అశోక్ రావు,ఎం.డి.యాకుబ్, కట్ట గంగాధర్, పబ్బా శివానందం, బి. రాజేశ్వర్, ఓజ్జల బుచ్చి రెడ్డి, బొబ్బటి కరుణ, రాధ, గంగం జలజ పాల్గొన్నారు.

## సర్పంచుల బరిలో 58 మంది అభ్యర్థులు

**సూర్య, ముత్తారం**

ముత్తారం మండలంలో సర్పంచుల బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నారని ఎంపీడీవో సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామాల్లో సర్పంచ్ పదవి కొరకు 89 మంది నామినేషన్లు వేశారని, అందులో 31 మంది విత్ డ్రా చేసుకొనగా బరిలో 58 మంది ఉన్నారని, అలాగే వార్డు సభ్యులు 311 మంది నామినేషన్ వేశారని, అందులో 41 మంది విత్ డ్రా చేసుకొనగా 270 మంది బరిలో ఉన్నారని ఎంపీడీఓ తెలిపారు.

## బిసిలపై అగ్రవర్ణాల దాడి పట్ల నిరసన

**సూర్య, హుజురాబాద్**




స్థానిక ఎన్నికల్లో నామి నేషన్ వేసిన బిసి అభ్యర్థి పై అగ్రవర్ణాలకు చెంది న వ్యక్తి దాడి చేయడం పట్ల బుధవారం హుజు రాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో బిసి వర్గా నికి చెందిన నాగలక్ష్మి అనే మహిళ సర్పంచ్ పదవి కోసం నామినేషన్ వేసిందన్నారు. ఆమెను నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ అగ్రవర్ణానికి చెందిన సందీప్ రెడ్డి అనే వ్యక్తి అభ్యర్థి భర్త యాదగిరిని కిడ్నాప్ చేశాడని అన్నారు. ఆమె భర్తచే మూత్రం తాగించాడని, ఇది అనాగరికమని అన్నారు. బాధ్యులైన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కన్వీ నర్ సాదుల రవీందర్, భీమోజు సదానందం, వేల్పుల ప్రభాకర్, గోస్కుల ముత్యం రాజు, ఎండి. ఖాలీద్ హుస్సేన్, రాజేశ్వర రావు, చారి, సర్దార్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, కరీంనగర్**



హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కుని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ తెలంగాణ చౌక్లో బుధ వారం బిజెపి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సీఎం చేసిన వ్యాఖ్యలు అసహ్యకరమన్నారు.గతంలో కేసీఆర్ హిందువులను కించపరిచి మాట్లాడిన ప్పుడు హిందూ సమాజం నుంచి వచ్చిన ప్రతిస్పందనే ఆయనకు రాజకీ యం ముగింపునకు కారణ మైందని, రేవంత్ రెడ్డి కూడా అదే దారిలో నడుస్తున్నారని విమర్శించారు. ఇతర మతాల గురించి మాట్లాడే ధైర్యం లేకుండా, హిందువులను మాత్రమే టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి నేతలు గుగ్గిల రమేష్, కళ్లెం వాసుదేవరెడ్డి, గువ్వల శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## అసోసియేట్ ప్రొఫెసర్ జి ఎస్ అరుణ్ కుమార్కి డాక్టరేట్ ప్రదానం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అసోసియేట్ ప్రొఫె సర్ జి ఎస్ అరుణ్ కుమార్కు డాక్ట రేట్ ప్రదా నం చేశారు. "డిసైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ సేఫ్టీ అసిస్టెన్స్ టు రెడ్యూస్ కాసాలిటీ ఎట్ కన్స్ట్రక్షన్ సైట్ యుసింగ్ మెషిన్ లెర్నింగ్" అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పంజా బ్ నుండి డాక్ట రేట్ అందించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డా.జి. శ్రీని వాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లవ్లీ ప్రొఫెష నల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రొఫె సర్ డా.అజయ్ రాయ్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.అనిత గెహ్లాట్ మరియు డా.రాజేష్ సింగ్ ముగ్గురి పర్యవేక్షణలో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాగేశ్వరి కళాశాల అధ్యా పకుడు జి ఎస్ అరుణ్ కుమార్ ను కళాశాల జాయింట్ సెక్రటరీ డా. డి. శ్రీనివాస్ రెడ్డి, మెంబర్స్ ఆఫ్ ది సొసైటీ వి. వినోద్, సిహెచ్.ప్రకాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్. శ్రీనివాస్,ఈసీఈ విభాగాధిపతి డా. ఏ. వెంకట్ రెడ్డి, వివిధ విభాధిపతులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## లక్ష్మీనారాయణ ఎన్నిక పట్ల హర్షం

**సూర్య, ఎలిగేడు**



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అసో యేషన్ అధ్యక్షుడిగా ఎలిగేడుకు చెందిన మండ ల లక్ష్మీ నారాయణ ఎన్నిక కావడం పట్ల బుధ వారం ఎలిగే దులోని గ్రామస్తులు, మిత్రులు, ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయ ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన సంఘంలోని బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బిసిలపై అగ్రవర్ణాల దాడి పట్ల నిరసన

**సూర్య, హుజురాబాద్**

స్థానిక ఎన్నికల్లో నామినేషన్ వేసిన బిసి అభ్యర్థిపై అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తి దాడి చేయడం పట్ల బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక, బిసి జేఏసి ఆధ్వర్యంలో వేరు వేరుగా నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో బిసి వర్గానికి చెందిన నాగలక్ష్మి అనే మహిళ సర్పంచ్ పదవి కోసం నామినేషన్ వేసిందన్నారు. ఆమెను నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ అగ్రవర్ణానికి చెందిన సందీప్ రెడ్డి అనే వ్యక్తి అభ్యర్థి భర్త యాదగిరిని కిడ్నాప్



చేశాడని అన్నారు. ఆమె భర్త చేత మూత్రం తాగించాడని, ఇది అనాగరికమని అన్నారు. బాధ్యులైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కన్వీనర్ సాదుల రవీందర్, భీమోజు సదానందం, వేల్పుల ప్రభాకర్, గోస్కుల ముత్యం రాజు,ఎండి. ఖాలీద్ హుస్సేన్, రాజేశ్వర రావు, చారి, సర్దార్, లింగయ్య పాల్గొన్నారు.

**- బిసి జేఏసి ఆధ్వర్యంలో...**

నల్గొండ జిల్లాలో బిసిలపై అగ్రవర్ణాల దాడిని నిరసిస్తూ బుధవారం హుజురాబాద్ బిసి జేఏసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా అగ్రవర్ణాల దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న,ఉప్పు శ్రీనివాస్, ఒడ్నాల ప్రభాకర్, కామని సమ్మయ్య, ఆళ్ళ కేశవులు, మాడుగుల ఓదెలు, రామ్ సారయ్య, మధుకర్, కందుల రవీందర్ గౌడ్, శ్రీకాంత్, టి. శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, సిహెచ్. సురేష్, కె. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


# పెళ్లి చేసుకుంటానని యువతిని మోసం చేసిన యువకుడి అరెస్టు

**సూర్య కరీంనగర్**

ఆసిఫాబాద్ కు చెందిన యువతి (19) తన మేనత్తతో ప్రతిమ హాస్పిటల్ కు వైద్య చికిత్స కోసం వచ్చిన సందర్భంలో ఆసుపత్రిలో రిసెప్షనిస్టుగా పనిచేయుచున్న కరీంనగర్ రూరల్ మండలం నగునూరుకు చెందిన బత్తిని శ్రావణ్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారి, వివాహం చేసుకుంటానని యువతిని నమ్మించిన శ్రావణ్ కుమార్ ఆమెతో పలుమార్లు శారీరకంగా కలిశాడు. ప్రభు వివాహం చేసుకుంటున్నానని ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పడంతో ఇంట్లో నుండి వెళ్లిపొమ్మన్నారు. అప్పటినుండి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్న శ్రావణ్ కుమార్ ఆ యువతిని కల్వకపోవడంతో నవంబర్ 21న నగునూ రులోని శ్రావణ్ కుమార్ ఇంటికి వెళ్లిన యువతి జరిగిన విషయం వారి తల్లిదండ్రులతో చెప్పగా వారు ఆ యువతీని తిట్టి వెనక్కి పంపించారు. ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేసిన శ్రావణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని బాధిత యువతి కరీంనగర్ రూరల్ పోలీసులకు, మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న శ్రావణ్ కుమార్ తన మిత్రులను ఆ యువతి వద్దకు పంపించి తన సోదరి వివాహం అనంతరం రెండు సంవత్స రాలకు యువతీతో వివాహం చేసుకుంటానని, అప్పటివరకు ఖర్చులు తానే భరిస్తానని బోదాసు దేవేందర్ దావు రవి తేజల సమక్షంలో ఒప్పుకొని ఒక పేపర్‌పై రాసిచ్చారు. ఆ మరుసటి రోజు నుంచి శ్రావణ్ కుమార్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఆ యువతిని పట్టించుకోకపోవడంతో శ్రావణ్ కుమార్ పై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశాము. నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి తరలించారు. యువతిని వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా క్షీణించి, స్థానిక ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా గెలవలేదని కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. బీఆర్ఎస్ కేడర్‌లో నిరాశ పెరిగి, వారిని పట్టించుకునే నేతలే లేరని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఖాజీపూర్ సర్పంచ్ అభ్యర్థి సోమినేని తిరుపతి బుధవారం వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాజేందర్ రావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుల విధానాలు నచ్చక, అభివృద్ధి పట్ల ఆకర్షితుడై కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు భారీగా ఉండబోతోందన్నారు.

## పీచుపల్లిలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం

**- బీజేపీ బలపర్చిన అభ్యర్థి రాజిరెడ్డి ఒక్కరే నామినేషన్**

**- గ్రామాభివృద్ధికి రూ.10 లక్షల నిధులు కేటాయిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన**

**సూర్య గన్నేరువరం**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత నామినేషన్ల దాఖల పర్వం పూర్తయింది. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామంలో సర్పంచ్ పదవికి బీజేపీ బలపర్చిన సామ రాజిరెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల గడువు కూడా ముగియడంతో సామ రాజిరెడ్డి ఎన్నిక ఏకగ్రీవం లాంఛనమే కానుంది. సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులను కేటాయిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో బీజేపీ పక్షాన తొలి ఏకగ్రీవం కావడంతో ఇచ్చిన మాట మేరకు ఆయా నిధులను అందజేస్తానని బండి సంజయ్ తెలిపారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల్లేకుండా సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యే గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ లెక్కన పీచుపల్లి మొత్తం రూ. 20 లక్షల ప్రోత్సా హక నిధులు అందనున్నాయి. ఈ నిధులను తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఆయా గ్రామస్తులు చెబుతున్నారు. ఈ మేరకు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

## వ్యాస,వక్తృత్వ పోటీల ఫలితాలు విడుదల

**- రాష్ట్ర ఫైనల్స్‌కి నలుగురికి అర్హత**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త ప్రత్యేక ప్రతిభా పోటీలలో భాగంగా జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల ఫలితాలను ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, కోట జూనియర్ కళాశాలల చైర్మన్ డా.డి.అంజిరెడ్డి విడుదల చేశారు. వ్యాసరచన విభాగంలో బి.సాయి శ్రేష్ఠ (శ్రీ సరస్వతి శిశు మందిర్, కరీంనగర్) ప్రథమ స్థానం,నెట్టు సంజన (సరస్వతి పాఠశాల, వెలిచర్ల) ద్వితీయ స్థానం సాధించారు. వక్తృత్వ విభాగంలో ఎ. సినీతిక (పారామిత హెరిటేజ్ స్కూల్) ప్రథమ స్థానం,డి లక్ష్మీ శ్లోక (జెడ్‌పీహెచ్ఎస్ ఆసిఫ్‌నగర్) ద్వితీయ స్థానం గెలుపొందారు. ఈ నలుగురు విద్యార్థులు హైదరాబాద్‌లో జీయర్ స్వామివారి ఆశ్రమంలో జరగనున్న రాష్ట్ర ఫైనల్స్‌లో జిల్లా తరఫున పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులు చిన్నజీయర్ స్వామివారి చేతుల మీదుగా ప్రదానం చేయబడనున్నాయి.

## జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా

**- న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ విద్యార్థులు**

**సూర్య కరీంనగర్**

జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ 6వ తరగతి విద్యార్థులు జిల్లా కోర్టును సందర్శించి న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి,సమాజాభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర అమూల్యమైందని, ప్రజల సమస్యలకు పరిష్కారాలు చూపడంలో వారు కీలక భూమిక పోషిస్తారని అన్నారు. భారత మొదటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే ఈ దినోత్సవం న్యాయవృత్తి గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హిందు దేవతలను కించపరిచిన ముఖ్యమంత్రి

**- క్షమాపణ చెప్పాలి**

**- బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్**

**సూర్య కరీంనగర్**



సీఎం రేవంత్ రెడ్డి హిందు దేవతలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని తెలిపారు.కాంగ్రెస్ నేతృత్వం హిందువుల భావజాలాన్ని విస్మరించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్-ఎంఐఎం కలిసి వ్యవహరించిన తీరు ప్రజలకు స్పష్టమైందన్నారు. రాబోయే రోజుల్లో హిందు సమాజం దీనికి తగిన సమాధానం ఇస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని హిందు సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని యాదగిరి సునీల్ డిమాండ్ చేశారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సోదరుడు పొన్నం శ్రీకాంత్ గౌడ్ సోమవారం రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సందర్భంగా బుధవారం నగరంలోని రేకుర్తిలో గల పొన్నం అనిల్ కుమార్ ఇంటికి వెళ్లి శ్రీకాంత్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. వీరి వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు సుధగోని మాధవి-కృష్ణ గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, నాయకులు కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, బిఆర్ఎస్వి నాయకులు చుక్క శ్రీనివాస్, ఓడ్నాల రాజు,మిడిదొడ్డి నవీన్, నందేల్లి సన్నీ, ప్రణయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు


**సూర్య కరీంనగర్**



ఇటీవలి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి రాంమొండయ్య, అల్ఫోర్స్ అధినేత డా. నరేందర్ రెడ్డి అభినందించారు. కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జరిగిన అభినందన సభలో వారు పాల్గొని, శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందితే విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక భావాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. నిపుణ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో పరిశోధనాత్మక బోధన అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు నిశాంత్ (చెక్కపొడి ముద్రణ), ఆండ్రియా మదన్ జోస్ (ఇసుక విద్యుత్), స్నితిక్ (స్వర్ణ నిష్పత్తి), నితీష్ కుమార్ (హరిత శక్తి), అవిజ్ఞ (ఆటోమేటిక్ విత్తన నాటే యంత్రం). విద్యాశాఖ అధికారులు విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి జాతీయస్థాయిలో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

## సీనియర్ అసిస్టెంట్‌ను సన్మానించిన రెవిన్యూ సిబ్బంది

**సూర్య, ఇల్లందకుంట**



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాలయంలో గల సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న అనిల్ కుమార్‌ని మండల తహసిల్దార్ రాజమల్లు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రి నూతన భవన పనులు పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.. - కేసీఆర్ హయాంలో 90 శాతం పూర్తయిన పనులు.**
**- రెండేళ్లలో 10% కూడా పూర్తి చేయలేదు. - పనులు పూర్తిచేసి హాస్పిటల్ కు రేవంత్ రెడ్డి పేరు పెట్టండి..**
**- అభ్యంతరం లేదన్న సంజయ్.. - ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన...**

**సూర్య, మెట్‌పల్లి:-**
పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నూతన భవన పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని, పాత భవనాన్ని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టగా 90 శాతం పనులు పూర్తయ్యాయని. కేవలం 10 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా కేటాయించలేదని రెండు సంవత్సరాల కాలంలో ఎన్నోసార్లు అసెంబ్లీలో, విలేకరుల సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని



అందించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని. మెట్‌పల్లి, కోరుట్ల ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉంటే కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకున్నదని అది ఎప్పుడు కూలుతాదో తెలియదని రోగులు భయంతో వణికి పోతున్నారని. ఆసుపత్రి నూతన భవన పనులు పూర్తి చేసి ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేసి, రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకువస్తే ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు పెట్టిన తాను అభ్యంతరం తెలుపనని తానే దగ్గర ఉండి ఆసుపత్రికి రేవంత్ రెడ్డి పేరు రాయిస్తానని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తయిన సౌకర్యాలు కల్పించి ప్రారంభించడం లేదని మార్కెట్ ను వినియోగంలోకి తీసుకువస్తే కూరగాయలు విక్రయించే రైతులకు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని రోడ్లు, మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయన్నారు. కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టకపోయిన పర్వాలేదు కానీ కేసీఆర్ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను అడ్డుకోవద్దన్నారు. నూతనంగా ఏఐ పట్టణాలు ఫోర్త్ సిటీ నిర్మిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు ఉన్న పట్టణాలను కాపాడి తర్వాత కొత్త పట్టణాల కలలు కనాలని హితవు పలికారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# గంభీరావుపేట నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య, గంభీరావుపేట**



గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్‌ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు.కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య, పెగడపల్లి**



గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని సంబంధించి 6 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లోని23 సర్పంచ్, 216 వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం పెగడపల్లి మండల కేంద్రంతోపాటు, నంచర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, తగు విధంగా ఏర్పాట్లు చేయాలని, అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, తహసిల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలతో దివ్యాంగుల మానసిక అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - భవిత కేంద్రం ప్రారంభం**

**సూర్య, తిమ్మాపూర్**
భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగ పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని (ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల) జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక పద్ధతిలో విద్యా బోధన ద్వారా దివ్యాంగ విద్యార్థుల్లో ఎంతో మార్పు కనిపిస్తోందని తెలిపారు. చిన్న వయసులోనే భవిత కేంద్రంలో చేర్పిస్తే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తల్లిదండ్రుల అవసరం లేకుండానే సొంతంగా వారి పనులు చేసుకునే స్థాయికి చేరుకోగలరని అన్నారు.జిల్లాలో "దివ్య దృష్టి" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అక్కడ చదివే పిల్లల అభివృద్ధికి కృషి



చేస్తున్నామని అన్నారు. అధికారులకు, పాఠశాలలు, ఆసుపత్రుల సిబ్బందికి సైగల భాష నేర్పడం ద్వారా బధిరుల భావాలను వారు అర్థం చేసుకుంటున్నారని అన్నారు.భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ప్రత్యేక విద్య బోధించే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగుల కోసం జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దివ్యాంగుల పాఠశాలలు, భవిత కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను కల్పించామని తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగ విద్యార్థుల చదువుకు, వారి అభివృద్ధికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్లోత్, ఎంఈఓ శ్రీనివాస్, డిఈ కృష్ణ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**- బుధవారం బోధనలో ప్రతి విద్యార్థి పాల్గొనాలి**
మహాత్మానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. కొందరు విద్యార్థులు పాఠాలు సరిగ్గా చదవకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి రోజు పాఠాలు బిగ్గరగా చదవించాలని అన్నారు. బుధవారం బోధనలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయాలని, ప్రతి ఒక్కరితో పాఠాలు చదివించాలని ఆదేశించారు. విద్యార్థులు పట్టుదలతో నేర్చుకోవాలని, అర్థం కానీ సబ్జెక్ట్ ను ఉపాధ్యాయుల ద్వారా మరోసారి అడిగి తెలుసుకోవాలని తెలిపారు.

# విద్యార్థిని చితకబాదిన లెక్చరర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఓ విద్యార్థిని,మహిళా లెక్చరర్ చితకబాదిన సంఘటన సిరిసిల్ల పట్టణంలో చోటుచేసుకుంది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఆ లెక్చరర్ ను తొలగిస్తూ కళాశాల యాజమాన్యం లిఖితపూర్వకంగా రాసి ఇచ్చింది.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి శ్రీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసి చదువుతున్న రీజును సంస్కృత లెక్చరర్ చితకబాదింది.చేతులు కందిపోవడంతో ఆ విద్యార్థిని విషయం తల్లిదండ్రులకు తెలుపగా ఈ రోజు కుటుంబ సభ్యులు కళాశాలకు వచ్చి యాజమాన్యాన్ని నిలదీశారు.సంస్కృతంలో తక్కువ మార్కులు వచ్చాయని సంస్కృత లెక్చరర్ రీజును కొట్టినట్లు ఫిర్యాదు చేశారు.దీంతో కళాశాల యాజమాన్యం వెంటనే స్పందించి సంబంధిత కళాశాల నుండి తొలగిస్తామని హామీ ఇస్తూ లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడంతో తల్లిదండ్రులు శాంతించి వెనుదిరిగారు.


# పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, మల్యాల**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని బుధవారం కాంగ్రెస్



పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ దిష్టి తగిలి కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు ఇరువు రాష్ట్రాల మధ్య సౌహార్దం సోదరభావం నెలకొన్న సమయంలో





ప్రజలను తప్పుదోవ పట్టించే విధానం మాట్లాడటం సరైంది కాదు విమర్శించారు ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మ్యాక లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ కొలకాని మారుతి కొండ బత్తిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవీదేవతలపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ నేతలు

## - బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

హిందువులు భక్తితో పూజించే దేవీదేవతలను అవహేళన చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రజలు భగ్గుమన్నారు. ముఖ్యమంత్రి అహంకారపూరిత మాటలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో బుధవారం బస్టాండ్ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, హిందూధర్మంపై కాంగ్రెస్ పార్టీ హద్దులు దాటి విషాన్ని చిమ్ముతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి సహజ స్వభావమైన హిందూ వ్యతిరేక భావజాలాన్ని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో మరోసారి బహిర్గతం అయ్యిందని విమర్శించారు. సనాతన హిందూ



ధర్మమన్నా, హిందువులన్నా కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడదని, ఎంఐఎం పార్టీకి మోకరిల్లి ఓట్లకోసం అవమానించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో కూడా కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలంటే కాంగ్రెస్ అని దిగజారి మాట్లాడి, రాజకీయాలను భ్రష్టు పట్టించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సైతం ఇదే కోవలో సనాతనధర్మంపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిందని గుర్తు చేశారు. తెలంగాణాలో హిందువులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్న ఆయన సంఘటితం కాకపోతే కాంగ్రెస్ ఆగడాలు కొనసాగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు చిలవేరు ఓదెలు, భూషణవేన శ్రీనివాస్ గౌడ్, అక్కెపల్లి క్రాంతికుమార్, పర్శ సమయ్య, మౌటం నర్సింగం, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, మంథని కృష్ణ, పెండ్యాల కుమార్, మోర మనోహర్, తుడి రవీందర్, ప్రమోద్, బంద కరుణాకర్, వెంకటకృష్ణ, రాజాం కొమురయ్య, సాయి, కాసనగొట్టు విజయ్, కొమిర్శెట్టి రమేష్, కృష్ణ, జెట్టి రాజు, శానగొండ సంపత్ చారి, మెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చింపాంజీ గెటప్....కోతుల పరార్

సూర్య కోనరావుపేట



అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లో జనావాసాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఇళ్ళలోకి చొరబడి వస్తువులను చిందరవందర చేసి ఆహారపదార్థాలను ఎత్తుకెలుతున్నాయి.జనాలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి.కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో కోతుల బెడద నుండి తప్పించేందుకు పంచాయతీ సెక్రెటరీ సుచిత వినూత్నంగా ఆలోచించారు. పంచాయతీ వర్కర్ మల్లయ్యకు చింపాంజీ డ్రెస్ వేసి కోతులు తిరుగుతున్న ప్రాంతాల్లో తిప్పడంతో కోతులు భయపడి పరారయ్యాయి..దీంతో గ్రామస్తులు కోతుల నుండి కొంత ఊపిరి పీల్చుకున్నారు.వినూత్నంగా ఆలోచించి కోతుల నివారణకు చర్యలు తీసుకుంటున్న కార్యదర్శిని గ్రామస్తులు అభినందించారు.

## జన్మదిన సందర్భంగా గులాబీ మొక్కను నాటిన..విజితేంద్రియ హరిహరన్ ..

సూర్య బోయినపల్లి..



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు నేడు బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఐలాపురం వెంకటరమణ కుమారుడు విజితేంద్రియ హరిహరన్ జన్మదిన సందర్భంగా గులాబీ మొక్కలు నాటి తాను ఇంకో ముగ్గురికి హరిత చాలెంజ్ ఇచ్చారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

సూర్య, హుజురాబాద్



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు హుజురాబాద్ పట్టణంలో భవిత కార్యాలయంలో, మున్సిపల్ పార్కులో దివ్యాంగుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వేర్వేరు గా బుధవారం ఘనంగా జరిగాయి. భవిత కార్యాలయంలో వికలాంగులైన పిల్లలకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పార్కులో దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్, హెచ్ఎంలు ఖైరున్నిసా బేగం, సునీత, జ్యోతి, స్వాతి, దివ్యాంగుల కమిటీ నాయకులు రాఘవుల శ్రీనివాస్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణ ప్రజల జీవన స్థితిగతుల పై గణాంక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహించినట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాల్లో, గ్రామాల్లో ఉపాధి స్థితిగతులపై సర్వే చేశామని అన్నారు. కాగా తహశీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యలకు గణాంక వివరాలను, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అశ్విని గాంధీ, ఎంపీఎస్ఓ జ్యోతి, మున్సిపల్ మెప్మా ఆర్పీ చాంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

సూర్య ముత్తారం



ముఖ్యమంత్రిపై ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎలక్షన్స్ జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీభవన్ సభలో హిందూ మతాన్ని, హిందూ దేవుళ్లను హేళన చేస్తూ మాట్లాడిన విధానాన్ని వార్తా పత్రికల్లో, ప్రచార మాధ్యమాల్లో ప్రచారమైన సమాచారాన్ని బట్టి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని ఒక మతాన్ని కించపరుస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడడం ఎలక్షన్ నిబంధనల కిందికి వస్తుందని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు బిరుదు గట్టయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరి వెంట బిజెపి మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పెయ్యల కుమార్ ఉన్నారు.



## సిఐటీయు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

### - రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

సూర్య సిరిసిల్ల టౌన్

సిఐటీయు రాష్ట్ర 5వ మహాసభను విజయవంతం చేయాలంటూ జిల్లా కేంద్రంలోని అమృత లాల్ శుక్ల కార్మిక భవన్ లో సిఐటీయు నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిఐటీయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,కార్యదర్శి కోడం రమణలు మాట్లాడుతూ కార్మిక వర్గ,హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా నిలబడుతున్న సిఐటీయు తెలంగాణ రాష్ట్ర 5వ.మహాసభ ఈనెల 7,8,9 తేదీలలో మూడు రోజులపాటు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మహాసభల సందర్భంగా 7వ తేదీన మెదక్ పట్టణంలో వేలాది మంది కార్మికులతో కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఇట్టి మహాసభకు సిఐటీయు అఖిలభారత,రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని ఇట్టి ప్రదర్శనలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సంఘటిత,అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ప్రభుత్వ,ప్రైవేటు కార్మికులు, ఉద్యోగులు,స్కీం వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.మహాసభల విజయవంతానికి జిల్లాలోని కార్మిక వర్గం,ఉద్యోగులు,వాణిజ్య,వ్యాపారస్తులు, మిత్రులు,శ్రేయోభిలాషులు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభల విజయవంతానికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సూరం పద్మ,జిల్లా కమిటీ సభ్యులు ఎలిగేటి రాజశేఖర్,నక్క దేవదాస్,సిరిమల్ల సత్యం,బెజుగం సురేష్,స్వర్గం శేఖర్,బింగి సంపత్,సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా చాలెంజ్ లో మొక్క నాటిన మహమ్మద్ సమీర్..

సూర్య బోయినపల్లి..



తన జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా మసీదు ఆవరణలో మొక్క నాటిన మహమ్మద్ సమీర్..జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోని మసీదు ఆవరణలో మొక్క నాటిన మహమ్మద్ సమీర్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆదర్శంగా తీసుకొని నా జన్మదినం పురస్కరించుకొని నా స్నేహితులతో కలిసి మసీదు ఆవరణలో మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరుకుంటాను. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, మహ్మద్ రఫీ, మండల శ్రీనివాస్, వివేక్, తిరుపతి, ఉయ్యాల నవీన్, మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - సైబర్ క్రైమ్ ఎస్ఐ జునైద్

సూర్య రాజన్న సిరిసిల్ల.



సమాజంలో సమాజంలో పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ క్రైమ్ ఎస్ఐ జునైద్ సూచించారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' అవగాహన కార్యక్రమం భాగంగా బుధవారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్.ఐ జునైద్ మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పనిసరి అని, డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని, అను మానాస్పద లింకులు, ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచు కోవద్దని వెల్లడించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచార%శ్%, ఫోటోలను ఇతరులతో పంచుకోవద్దు అని సూచించారు. వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమ%శ్%లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాలని,ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.

## మహిళా శక్తి చీరల ఆర్డర్ సమానంగా అందించాలి

### - మ్యాక్స్ సంఘాల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిమ్మని ప్రకాష్

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ను అన్ని మ్యాక్స్ సంఘాలకు సమానంగా అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పవర్లూమ్ మాక్స్ సంఘాల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిమ్మని ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన టెస్కో జిఎం తో పాటు సంబంధిత అధికారులు అందరికీ వినతి పత్రం జతచేస్తూ, రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు రాఘవరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిమ్మని ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 2న రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్లను అందించడంలో అధికారులు పక్షపాతం వహిస్తున్నారని ఆరోపించారు.కొన్ని మ్యాక్స్ సంఘాలకు ఎక్కువ ఆర్డర్ ను,మరికొన్ని మ్యాక్స్ సంఘాలకు తక్కువ ఆర్డర్లు అందజేయడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల తీరుతో పేద నేత కార్మికులు, మ్యాక్స్ సంఘాల సభ్యులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం ఏ ఆర్డర్ ఇచ్చినా అన్ని మ్యాక్స్ సంఘాలకు సమానంగా అందజేసేవారని,ప్రస్తుతం మాత్రం అధికారులు పక్షపాతం చూపిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం అందజేసే ప్రతి ఆర్డర్ ను అన్ని మ్యాక్స్ సంఘాలకు సమానంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

## - పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి అన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల, పన్నూరు, రత్నాపూర్ ,బేగంపేట గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి శాంతిభద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.



ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు భయభ్రాంతి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి, పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ తరఫున అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలిపారు. స్థానిక ప్రజలకు, అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ బి.రాజు , రామగిరి ఎస్సై లు తాడవేని శ్రీనివాస్, పి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో జిల్లా జట్టు కు తృతీయ స్థానం.....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




రాష్ట్రస్థాయి ఉమెన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు తృతీయ స్థానం సాధించింది. హైదరాబాదులోని మోహినాబాద్ ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్,రిసార్ట్ లో నవంబర్ 28,29,30 తేదీల్లో నిర్వహించిన 12 వ తెలంగాణ రాష్ట్రస్థాయి,ఇంటర్ డిస్టిక్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు వివిధ జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ లో హైదరాబాద్ తో తలపడి ఓడిపోయి తృతీయ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన జట్టును పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పల్ల సురేష్,దాసరి రమేష్,ఎస్కే ఇక్బాల్,ప్రణయ్,తిరుపతి లు అభినందించారు.

### ప్రపంచ వికలాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో వికలాంగ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం వికలాంగ సంఘ అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తానని ఇప్పటి వరకు అందజేయడం లేదని, గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగు లపై ప్రకటించిన పెన్షన్ తక్షణమే అందివ్వాలని కోరారు. వికలాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పులి ప్రకాష్, కార్యదర్శి గిరిజన సమ్మయ్య, సభ్యులు సబ్బని శ్రీనివాస్, బుర్ర శ్రీలత, జనగాం తిరుపతి, మడ్డి రాజు, ఇంద్ర, అంబాల మధునయ్య, రాపల్లి సదానందం, శ్యామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపీటీసీ శీలం తిరుపతి

#### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ పార్టీలో ఓడేడు మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి చేరిక. స్థానిక సర్పంచ్ ఎలక్షన్ లో ముత్తారం మండలంలోని ఓడేడు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఓడేడు మాజీ ఎంపీటీసీ శీలం తిరుపతి బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. తిరుపతికి కండువా కప్పి మంత్రి శ్రీధర్ బాబు పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ ప్రకటించిన అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారికి సౌజన్యంతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 25 వ వార్డు పద్మనగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ వారిచే 25వ వార్డు పద్మా నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం అవార్డు మాజీ కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరంలో డాక్టర్లు ప్రకాష్,సెంటర్ హెడ్ కిరణ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.రోగుల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. శిబిరంలో బిపి,షుగర్, ఈసీజీ వంటివి పరీక్షలు చేశారు.సుమారు 200 మంది ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు పొందారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ఉద్యమకారుడు, స్వర్గీయ శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వకర్మ మన్మయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమానికి శ్రీకాంతచారి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మనుమయ సంఘ అధ్యక్షులు నందగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, వేమునూరు శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యనారాయణ, రాంపల్లి శ్రీనివాస్, గుండారపు వీరాచారి, సదానందం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### నాగేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని నాగేంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడిపూజ భక్తి పారవశ్యాల మధ్య వైభవంగా జరిగింది. పోరెడ్డి రవీందర్ రెడ్డి ఏర్పాటు చేసిన పడి పూజలో గురుస్వాములు మోతే తిరుపతి గురుస్వామి, కే. వెంకట్రావు, కన్నన్ దురై రాజ్, వేద పండితులు అవధానుల భాస్కర్ శర్మ, కాట్రపల్లి శ్రీకాంత్ శర్మల మంత్రోచ్ఛారణల మధ్య వైభవోపేతంగా అయ్యప్పల శరణు ఘోషలు, భజన మండలి సభ్యుల భజనల మధ్య అర్ధరాత్రి వరకు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు . అనంతరం స్వాములకు అల్పాహార వితరణ జరిగింది.





### సర్పంచ్ బరిలో మాజీ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్

#### - గ్రామాభివృద్ధే ధ్యేయంగా నామినేషన్ దాఖలు

**సూర్య, వీణవంక**

రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో లక్ష్మక్కపల్లె గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ వేశారు. నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభం కాగా శ్రీనివాస్ యాదవ్ సర్పంచ్ పదవికి బరిలో నిలిచేందుకు తన పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామానికి చేసిన సేవలే స్ఫూర్తిగా, రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి అంకితమవుతానని తెలిపారు. గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోవడమే తన ముఖ్య ధ్యేయమన్నారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, లక్ష్మక్కపల్లె గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గ్రామస్తుల సహకారం తోనే ఏకగ్రీవం సాధ్యం.

#### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**సూర్య సారంగాపూర్**



గ్రామస్తుల సహకారంతోనే ఏకగ్రీవం సాధ్యమైందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సారంగాపూర్ మండలం లోని ఒడ్డెరా కాలనీ గ్రామ సర్పంచ్ గా పల్లపు మాధవి బాపిరాజు, ఉపసర్పంచ్ చెల్ల లావణ్య మల్లేశం, వార్డు సభ్యులు పోగుల ఎల్లయ్య, బోదసు మధువర్ష, పల్లపు నాంపల్లి ,దండగుల రమేష్ ,పల్లపు పుష్పలత లను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శాలువ కప్పి సన్మానించారు.గ్రామ ప్రజల ఐకమత్యం గా ఉంటే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.వడ్డెర కాలనీ గ్రామం సారంగాపూర్ మండలానికి ఆదర్శం నిలుస్తుందన్నారు. ఏకగ్రీవానికి సహకరించిన అన్ని కులాలకు వర్గాలకు అభినందించారు.ఈ క్రమంలో నాయకులు గిరి నాగభూషణం,మద్దెల ఆనంద్ రాజు,అడువల లక్మన్ పాల్గొన్నారు.

### మొదటి రోజు 55 నామినేషన్‌లు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల పరిధిలో ఎన్నికల భాగంగా బుధవారం మొదటి రోజు నాలుగు క్లస్టర్ల పరిధిలో సర్పంచి, వార్డు స్థానాలకు 55 నామినేషన్ వేసినట్లు ఎం పీ డీ వో భాస్కర్ రావు తెలిపారు. ఎలిగేడు క్లస్టర్ పరిధిలో 2 సర్పంచి, 7 వార్డు స్థానాలకు, ధూళికట్ట క్లస్టర్లో 2 సర్పంచి, 21 వార్డుల స్థానాలకు, నర్సాపూర్ లో 3 సర్పంచులు, 8 వార్డులకు, సుల్తాన్ పూర్ క్లస్టర్ పరిధిలో 2 సర్పంచు, 10 వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

### జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి కందుల రాజు అను వ్యక్తి మద్యం త్రాగుటకు బానిసై తన భార్య కుటుంబ సభ్యులతో ఎల్లప్పుడూ గొడవ పడుతుండేవాడు. ఇట్టి గొడవలు భరించలేక తన భార్య తన పుట్టింటికి వెళ్ళింది. తేదీ 2 డిసెంబర్ 2025 రోజున మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్ కి తీసుకెళ్లగా ఈరోజు ఉదయం 10:00 లకు మృతి చెందినట్టు అని మృతుడి తండ్రి మొండయ్య ఫిర్యాదు మేరకు పోత్కపల్లి పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### చిన్నారుల ప్రచారం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గుర్తులు బుధవారం ప్రకటించారు. వెంటనే రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పల్లె ప్రతిమపీవీరావుకు వచ్చిన కత్తెర గుర్తు తో చిన్నారులు ప్రచారం ప్రారంభించారు.

# జగిత్యాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు నిరంతర కృషి.

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్. - 53 లక్షలతో నిర్మాణ పనులకు భూమి పూజ.**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో ప్రజలకు కావలసిన త్రాగునీరు, రోడ్ల, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం మౌలిక వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలో 12,28,29,30 వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే మంచినీళ్ల బావి గాంధీనగర్ చల్లల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు, చింత కుంట బతుకమ్మ ఘాట్,పార్కు, స్మశాన వాటిక అభివృద్ధి చేయటం జరిగిందన్నారు.తాగు



నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది ఉన్నా సహించేది లేదని 37 మంది వాటర్ మెన్ లు ఉన్నారని అన్నారు.గతంలో పాత పైప్ లైన్ తో నీటి లీకేజీలతో ప్రజలకు ఇబ్బంది ఉండేదని, ఎలుక బావి వద్ద సంపు,ధరూర్ క్యాంప్ లో నిరుపయోగంగా ఉన్నా ట్యాంక్ ఉపయోగం లోకి తీసుకురావడం, ఎస్ కె ఎన్ ఆర్ ,ధర్మ సముద్రం లో నూతన ట్యాంక్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలని ప్రజల కోసం సరస్వతి గుట్ట పై అతిపెద్ద ట్యాంక్ తో తాగు నీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానన్నారు.యావర్ రోడ్డు వెడల్పు కు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన , మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, డి ఈ ఆనంద్, బాలేశంకర్, వార్డు మాజీ కౌన్సిలర్ లు పంబల రాము,మేకపద్మావతి, పవన్,ముకల పవన్, దుమాల రాజ్ కుమార్,పెద్దింటి రాజు, ఎ ఈ అనిల్, లక్ష్మీ, టి పి బి ఓ శ్రీకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, మహిళలు, యువకులు, మున్సిపల్ సిబ్బంది,



## ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

హిందూ దేవుళ్ళపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడా నికి తప్పుపడుతూ సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.హిందూ దేవుళ్లను కించపరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అలుచిత వ్యాఖ్యలపై సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ ఘాటుగా స్పందించింది.బిజెపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ హిందూ దేవుళ్ళను అవమానించే ధైర్యం ఎవరికి ఉండకూడదని,స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కేటీఆర్ నేను దేవుళ్లను నమ్మను అన్న వ్యక్తిని హనుమాన్ స్వాములతో కూర్చోబెట్టి హనుమాన్ జపం చేయించిన ఘనత బిజెపిదని అన్నారు.హిందూ దేవుళ్లను హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఏ స్థాయి వ్యక్తినైనా బిజెపి వదిలిపెట్టదన్నారు.ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న వ్యక్తి హిందూ భావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం బాధ్యతారాహిత్యం అన్నారు.హిందూ సమాజం శాంతిని ప్రేమిస్తుందే కానీ అవమానాన్ని సహించదని ఇకపై ఎవ్వరైనా హిందూ దేవుళ్లపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే బిజెపి చూస్తూ ఊరుకోదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్, సీనియర్ నాయకులు గూడూరి భాస్కర్,పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి,అంకారావు రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,కొండ నరేష్, అధికార ప్రతినిధులు మోర రవి,చొప్పదండి శ్రీనివాస్,దూడం సురేష్,సూరం వినయ్, చొక్కి శ్రీనివాస్,రచ్చ రాహుల్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎండపల్లి /వెల్గటూర్/ సూర్య**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీసు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ లోని విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో వివిధ కొత్త మార్గాల్లో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు అలాంటి నేరాలపట్ల అవగాహన పెంచుకోవాలని,అపరిచితమైన వ్యక్తులతో ఫోన్లోసంభాషించడం ,తెలియని వారికి ఓటిపి, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం, మొదట నకిలీ లాభాలు చూపించి తర్వాత పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించేవారి పట్ల ,లోన్ యాప్ ల పట్ల జాగ్రత్త వహించాలని, డిజిటల్ అరెస్ట్ ,లాటరీ పట్ల అవగాహన కల్పించారు ,అనవసరమైన లింకులను ఓపెన్ చేయరాదని, తెలియని వారికి డబ్బులు పంపకూడదని,విద్యార్థులు గంజాయి,మాదకద్రవ్యాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో ఉండాలని తెలియజేసినారు. అంతేకాకుండా ఎవరైనా సైబర్ మోసానికి గురి అయినట్లయితే వెంటనే 1930 కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి.

**- సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ.**

**సూర్య జగిత్యాల**



సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై ప్రజలలో అవగాహన కల్పించే దుకు "సైబర్ జాగృత దివస్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు జగిత్యాల సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ అన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల, విద్యార్థులకు సైబర్ జాగృత దివాస్ లో భాగంగా "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక కార్యక్రమం మౌంట్ కార్మెల్ స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. "సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్, ఐ పి ఓ స్కామ్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నయని , సైబర్ ఫిర్యాదు లో ,ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసు లు నమోదు అవుతున్నాయని అన్నారు. ప్రస్తుత కాలంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారనీ వాటిని వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ%శీ%లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు . ఉపాధ్యాయులు సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బంది ఉపాధ్యాయులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడు జీపీలు ఏకగ్రీవం.. 3 గ్రామాల్లో ఎన్నికలు

**- 52 వార్డు సభ్యులు ఏకగ్రీవం**

**సూర్య రుద్రంగి**

మండలంలో పలు తండాలు తమ పంచాయతీ పాలకవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానించుకున్న విషయం తెలిసిందే. రుద్రంగి మండలంలో మొత్తం 10 గ్రామపంచాయితీలు ఉండగా 7 గ్రామపంచాయతీ సర్పంచ్ సహా పాలకవర్గం అంతా ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ తండా, బడి తండా, రూప్లానాయక్ తండా, అడ్డ బోర్ తండా, వీరునితండా, గైదిగుట్టతండా, రూప్లానాయక్ గ్రామపంచాయితీలు పోటీరహితంగా పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు ఏకగ్రీవం చేసుకున్నారు. 7 గ్రామపంచాయతీల పాటు మానాల3, దేగావతండాలో 1 వార్డులు ఒకటే నామినేషన్ రావడంతో 52 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన మూడు గ్రామపంచాయతీలు రుద్రంగి, మానాల, దెగవత్ తండా ఎన్నికలు అనివార్యం అయ్యాయి. వీటికి 11వ తేదీ పోలింగ్ జరగనుండగా అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అబ్జర్వర్స్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కేంద్రాలైనా వల్భాపూర్, వీణవంక లను బుధవారం ఎన్నికల అబ్జర్వర్ వెంకటేశ్వర్లు, ఎక్స్‌పెండిచేర్ అబ్జర్వర్ శ్రీనివాస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల కమిషనర్ ఆదేశానుసారం నిబంధనలు తప్పక పాటించాలని, ఇదిలా ఉండగా నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా చూడాలని వారు ఆదేశించారు. వారి వెంట మండల అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ముందస్తు అక్రమంగా అరెస్టులు సరికాదు.

**- బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ను చిగురు మామిడి పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హుస్నాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా, పోలీసులు ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ.. పోలీసులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయడం పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విఫలమయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదన్నారు. అరెస్ట్ అయిన వారు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ముదిమాణిక్యం మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, బిజెపి నాయకులు పైడిపల్లి శ్రీనివాస్, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు రామోజు రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత కరువు

**సూర్య, హుజురాబాద్**



హుజూరాబాద్ బస్టాండ్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మూత్రశాలల నిర్మాణ పనుల్లో నాణ్యత కరువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో లక్షలాది రూపాయల వ్యయంతో మూత్రశాలలను ఆర్టీసీ అధికారులు నిర్మిస్తున్నారు. కాగా నిర్మాణ పనుల్లో పాటించాల్సిన కనీస నాణ్యతను నిర్మాణం చేసే వారు పాటించడం లేదని అంటున్నారు. నాణ్యత లేకపోవడం పట్ల నాణ్యతను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులను తనిఖీలు చేయకపోవడం వల్లనేనని ప్రజలు అంటున్నారు. ఈ విషయాన్ని " సూర్య " హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ దృష్టికి తీసుకెళ్లగా నాణ్యత విషయం ఆర్టీసీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మూత్రశాలల నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉన్నత విద్య వదిలి గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి....

**- బిఎస్సీ అగ్రికల్చర్ పట్టభద్రురాలు హరి చందన - విజయ్**

**- బేతిగల్ గ్రామ ప్రగతే లక్ష్యం...**

**సూర్య, వీణవంక**



ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాన్ని వదులుకుని గ్రామ అభివృద్ధికి అంకితం కావాలనే గొప్ప సంకల్పంతో హరి చందన – విజయ్ రాజకీయ ప్రస్థానంలోకి అడుగుపెడుతున్నారు. బిఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన ఈ విద్యావంతురాలు, తమ స్వగ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని దృఢ నిశ్చయంతో ఈ పోటీలో నిలబడ్డారు. ?జయ్ పూర్, రాజస్థాన్‌లో ఐదు సంవత్సరాలు విద్యాభ్యాసం పూర్తి చేసిన హరి చందన విజయ్, ఆ తరువాత హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజీలో లెక్చరర్‌గా పని చేసిన అనుభవం ఉంది. అయితే తమ వ్యక్తిగత ఉద్యోగాన్ని సైతం వదులుకొని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు.?"గ్రామ ప్రజల సహాయ సహకారాలతో, మాజీ ప్రజాప్రతినిధుల ఆశీస్సులతో ఈ రాజకీయ ప్రస్థానంలో అడుగుపెడుతున్నాను. బేతిగల్ గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే, ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను" అని హరి చందన విజయ్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు.

## శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన, గుండేటి.

**సూర్య ఓదెల**

కొలనూర్ రైల్వే గేట్ వద్ద తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతచారి 16 వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి, ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు పెద్దపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ కొరకు ఒంటినిండా పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతై చివరి క్షణాల్లో కూడా అమ్మ నాన్న అనకుండా జై తెలంగాణ నినాదాలు చేసుకుంటూ రోడ్డు వెంబడి పరిగెత్తుకుంటూ మరణి ంచిన అమరుడు శ్రీకాంత్ చారి తో పాటు 1200 మంది ఆత్మ బలిదా నాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అమరవీరుల త్యాగం గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల ఐలయ్య గౌడ్,జంగం కొము రయ్య,కందుల అశోక్ పటేల్, సాత్తూరి రాజేశం,పల్లపు కొమురయ్య మేర శంకరయ్య,జంగం రాయ కొమురయ్య, మాటూరి ఎల్లయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిస్తుంది

## - జాతీయ స్థాయి రంగోత్సవంలో మెడల్స్ సాధించిన సురభి కాన్వెంట్ విద్యార్థులు
## - పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్. వీరేశం

**సూర్య గంగాధర**

కలరింగ్-ఆర్ట్-క్రాఫ్ట్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తుందని, వివిధ రంగులు, ఆకృతులు, మార్గాల ద్వారా వారు తమ ఊహాశక్తిని వ్యక్తపరిచేటట్లు ఉంటుందని సురభి కాన్వెంట్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్. వీరేశం అన్నారు. రంగోత్సవం ముంబాయి ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో నిర్వహించిన వేడుకలలో భాగంగా కలరింగ్ జాతీయస్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. పాఠశాల లో 222 పాల్గొనగా 59 మంది విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్ లను విజేతలుగా నిలిచారన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్స్, ట్రోఫీ, మెడల్స్ లను అందజేశారు. ఇట్టి కార్యక్రమం నిర్వాహకులు రామానుజన్ చారికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాల ద్వారా పిల్లలు సృజనాత్మక, ఆలోచన నేర్చుకుంటారని, రంగుల గుర్తింపు, సౌందర్య భావన అభివృద్ధి చెందుతుందన్నారు. అంతేకాకుండా చేతి పనితనం మెరుగు పడడంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అలాగే తమ భావాలను కళారూపంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని పొందుతారన్నారు. ఇది కేవలం వినోదం మాత్రమే కాకుండా పిల్లలలో కళా ధోరణిని, క్రమశిక్షణను, మరియు ఓర్పును పెంచుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని మా పాఠశాలలో నిర్వహించడం, విద్యార్థులు వారికి ఉన్న మేధాశక్తితో కలరింగ్ లో బహుమతులను గెలుచుకోవడం మాకు ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్. వీర నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 43సర్పంచ్ ...146వార్డులకు నామినేషన్లు...
### - కేంద్రాలను పరిశీలించిన డీసీపీ రాంరెడ్డి.

**సూర్య - పెద్దపల్లి రూరల్**



గ్రామ పంచాయితీల ఎన్నికల్లో 3వ విడత లో మండలంలోని 30 గ్రామ పంచాయితీలకు గాను 40 సర్పంచ్ లకు12 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 3వ విడతలో మొదటి రోజు 30 సర్పంచ్ స్థానాలకు 43 నామినేషన్లు, వార్డు స్థానాలకు 146 నామినేషన్లు సాయంత్రం అందిన సమాచారం మేరకు దాఖలయ్యాయి. ఆన్లైన్ ప్రక్రియ ఆలస్యం కావటం, సాయంత్రం సమయం లో పోటీదారు రావటం వలన ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. పలు నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు బారులు తీరారు. మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఎస్ఐలు మల్లేష్, నరేష్, సిబ్బంది నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత చర్యలను పర్యవేక్షించారు.

## తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి అని, తెలంగాణ నవ నిర్మాణంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తొలి మలి చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు గల అమరవీరుల స్థూపం వద్ద శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుడు శ్రీకాంత్ చారి కి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకాంతాచారి చూపిన చొరవ ఉద్యమ స్ఫూర్తి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పట్నం సత్యనారాయణ, వేగోళపు మల్లయ్య, నస్పూరి గట్టయ్య, ఆవుల శ్రీనివాస్, ఏ.సత్తయ్య, ఎస్. కుమార్, సారంగం, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న లారీ డ్రైవర్ పై కేసు నమోదు

**సూర్య, తిమ్మాపూర్**



లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ హైవే మీద వెళ్ళగా దాన్ని చూసి తిమ్మాపూర్ బ్లూ కోల్ట్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది దానిని వెంబడించి పట్టుకున్నారు. లారీని ఆపి డ్రైవర్ని డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేయగా అతనికి 288/100 mg వచ్చినది. అతి వేగంతో వెళ్తు.. అతిగా మద్యం త్రాగి లారీ నడుపుతున్న డ్రైవర్ మెదక్ జిల్లాకు చెందిన వేణుపై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.అలాగే లారీని సీజ్ చేయడం జరిగింది. ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని నడిపితే కేసులు చేస్తామని హెచ్చరించడం జరిగింది.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా
### - సర్పంచ్ అభ్యర్థి బోనాల నరేష్

**సూర్య, కొత్తపల్లి**



నన్ను ఆదరించి మీ అమూల్యమైన ఓటు లేడీ పర్సు గుర్తుపై వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బరిలో నిలిచిన బోనాల నరేష్ అన్నారు. బుధవారం ఎలగందుల పలు వార్డుల్లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బోనాల నరేష్ మాట్లాడుతూ గ్రామంలో నిస్వార్ధంగా పని చేసేందుకు ముందుకు వస్తున్నామన్నారు. గతంలో ఉప సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులను చేశానని ఈసారి తనకు ఓటు వేసి సర్పంచ్గా అవ కాశం కలిగిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోతా నన్నారు. గతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నాకు కేటాయిం చిన లేడీ పర్సు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వ్యాసరచన పోటీలో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి.
### - విద్యార్థిని అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ సత్యం

**సూర్య, రామడుగు**



కరీంనగర్ విద్యార్థుల్లో కృతజ్ఞత, సమానత్వ భావనలు పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రజ్ఞా వికాస్, వికాస తరంగిణి ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం రేకుర్తి కోటా జూనియర్ కాలేజీలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో రామడుగు మండలం సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. వ్యాసరచన పోటీలో పదో తరగతి విద్యార్థి నిట్టు సంజన ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కాగా స్కూల్ కరస్పాండెంట్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, సోషల్ టీచర్ సంపత్ విద్యార్థిని అభినందించారు.

## కాంగ్రెస్ లో పలువురి చేరిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలం రాజ పల్లె గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీటీసీ నోముల నాగరాజు,శ్రీనివాస్ యాదవ్,రమేష్ యాదవ్ లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,అలుమల్ల సురేందర్ రెడ్డి,సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండలంలో భారీగా నామినేషన్లు దాఖలు...

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 23 సర్పంచ్ ల స్థానాలకు గాను 114 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా 212 వార్డ్ మెంబర్ల స్థానాలకు గాను మొత్తం 589 మంది నామి నేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు తెలిపారు.

## కోరుట్ల పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**సూర్య, కోరుట్ల టౌన్**



హిందు దేవి దేవతల పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్,చెట్లపెల్లి సాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జరిగిన కొత్తగూడెం బహిరంగ సభలో హిందూ దేవుళ్ళను కించపర్చి మాట్లాడటం సిగ్గుచేటు అని హిందువులకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మరియు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూదవేని మహేష్,తిరుమల వాసు,పోతుగంటి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ మదవేని నరేష్,ఉపాధ్యక్షులు తోట రాజేశం,ముల్క ఆంజనేయులు,మైధాం సత్యనారాయణ,%వీం% అక్మల్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్,బీజేవైఎం అధ్యక్షులు కళల సాయి చందు,పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్,తదెలా ప్రశాంత్,ఆకుల ఆనంద్,పంబల్ల అజయ్,ప్రేమ్ మరియు బీజేపీ,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకొడిగా సాగిన తొలి రోజు సర్పంచ్ వార్డ్ సభ్యుల నామినేషన్ల ప్రక్రియ

**సూర్య, ఇల్లందకుంట**



స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇల్లందకుంట మండలంలో ఏర్పాటు చేసిన మల్యాల, ఇల్లందకుంట, సిరిసేడు, టేకుర్తి, రాచపల్లి ఐదు క్లస్టర్ల లో నామినేషన్ల స్వీకరణ మొదలైంది. మొదటిరోజు అభ్యర్థులు నామినేషన్ వేయడానికి సంబంధిత క్లస్టర్లకు వచ్చి దరఖాస్తు ఫామ్లను తీసుకొని తగిన సమాచారాన్ని తెలుసుకొని నామినేషన్లు వేశారు. చాలామంది అభ్యర్థులు మొదటి రోజు విషయ పరిజ్ఞానానికి ప్రాముఖ్యతని ఇచ్చారు కానీ నామినేషన్లు వేయడానికి సుముఖత చూపలేదు. నామినేషన్లకు ఇంకా రెండు రోజుల సమయం మిగిలి ఉన్నందున ఈ రెండు రోజుల్లో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వస్తాయని అధికారులు తెలిపారు. మొదటిరోజు ముగిసే సమయానికి ఇల్లందకుంట మండల కేంద్రంలో మొత్తం సర్పంచ్ స్థానాలకు 22, వార్డ్ మెంబర్లకు 30 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ప్రారంభమైన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ లు
### - నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంతో పాటు మరికొన్ని కేంద్రాలలో సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ లు వేసేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలను బుధవారం హుజురాబాద్ ఏసిపి మాధవి సందర్శించి, వాహనాల పార్కింగ్ వంద మీటర్ల దూరములో ఉండాలని, ఎన్నిక నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. కాగా వీణవంక మండలంలో మూడవ దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు 26 గ్రామాల నుండి సర్పంచులకు 25, వార్డు సభ్యులకు 44 నామినేషన్లు నమోదైనట్లు బుధవారం ఎంపిడిఓ మెరుగు శ్రీధర్ తెలిపారు. గ్రామాల వారిగా చల్లూరు నుండి సర్పంచుకు 3గురు, వార్డ్ సభ్యులకు 7గురు, ఎలబాక నుండి సర్పంచ్ కి ఒకరు, సభ్యులు నలుగురు, మామిడాలపల్లి నుండి సర్పంచ్ కు ఇద్దరు, సభ్యులు 12 మంది, బొంతుపల్లి నుండి సర్పంచ్ కు ఒకరు, కొండపాక నుండి సర్పంచ్ కు ఒకరు, సభ్యులు ముగ్గురు హిమ్మత్ నగర్ నుండి మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ గెల్లు మల్లయ్య తో పాటు మరో వ్యక్తి నామినేషన్ వేశారు. శ్రీరాముల పేట నుండి సర్పంచ్ కు ఒకరు, మల్లారెడ్డి పల్లి నుండి సర్పంచ్ ముగ్గురు, వార్డ్ సభ్యులకు 4 గురు, మల్లన్న పల్లి నుండి వార్డ్ సభ్యులకు ఇద్దరు, బ్రాహ్మణ పల్లి నుండి ఒకరు, నర్సింగాపూర్ నుండి సర్పంచ్ కు ఒకరు, కనపర్తి నుండి సర్పంచ్ కు ఒకరు, సభ్యుడుకు ఒకరు, బేతిగల్ నుండి సర్పంచ్ కు ఇద్దరు, వల్భాపూర్ నుండి ఒక్కరు, వీణవంక నుండి సర్పంచ్ కు ఒకరు, వార్డ్ సభ్యులకు ఇద్దరు, రామకృష్ణాపూర్ నుండి సర్పంచ్ కు నలుగురు, వార్డ్ సభ్యులకు ఒకరు, లస్మక్కపల్లి నుండి సర్పంచ్ కు ఒకరు, వార్డ్ సభ్యులకు ఐదుగురు నామినేషన్లు వేసినట్లు ఎంపిడిఓ తెలిపారు



# శారీరకంగా వికలాంగులైన మానసికంగా సకలాంగులతో సమానమే

## -ఎంపీడీవో తాహెరా బేగం, ఎంఈఓ లింగాపురం రాజులు

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకొని భవిత సెంటర్లో బుధవారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఘనంగా క్రీడలునిర్వహించారు,ఇట్టి క్రీడల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో తహేరా బేగం, మండల విద్యాధికారి లింగాపురం రాజులు పాల్గొని క్రీడలను ప్రారంభించారు అనంతరం, విద్యాధికారి లింగాపురం రాజులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందుతున్న సేవలు గురించి వివరించారు సమావేశంలో మండల విద్యాధికారి రాజులు సమగ్ర శిక్ష ద్వారా అందుతున్న సేవలు గురించి,విజయవంతమైన దివ్యాంగుల గురించి, (సి డబ్ల్యుఎస్ ఎన్ (ప్రత్యేక అవసరాలు గల పిల్లలు )సంక్షేమ పథకాలు, ఉపకరణాల పంపిణీ, వివిధ రకాల వైకల్యాల గూర్చి వివరించారు జీవితాల్లో ఒడి దుడుకులను



సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వికలాంగులకు కుటుంబ మద్దతు వారి సహకారం ఖచ్చితంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అనంతరం ఎంపీడీవో తహెరా బేగం మాట్లాడుతూ వికలాంగుల్లో మనోధైర్యాన్ని పెంచేందుకు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సామాజిక ఆర్థిక సంస్కృతిక జీవితంలోని ప్రతి అంశంలో వికలాంగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ప్రపంచ వికలాంగుల దినోత్సవం అని అన్నారు సామాజిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి వైకల్యాన్ని కలుపుకొని ఉన్న సమాజాన్ని పెంపొందించడమే దీని ఉద్దేశం అని అన్నారు శారీరకంగా వికలాంగులైన మానసికంగా సకలాంగులతో సమానమే అని అన్నారు వైకల్యం ఉన్న వ్యక్తులపై సమాజం బాధ్యతగా మెలగాలన్న ఐక్యరాజ్యసమితి సూచనలతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న వికలాంగులతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు వికలాంగులు కుంగుబాటుకు, వెనకబాటుకు గురికాకుండా వారిలో మనోస్థైర్యాన్ని పెంచి వారికి సమాజంలో సముచిత స్థానాన్ని ఏర్పాటు చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు క్రీడల్లో గెలుపొందిన. విజేతలకు తల్లిదండ్రుల సమక్షంలో ఎంపీడీవో తహెరా బేగం చేతుల మీదుగా పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ అరుణ్ , ఐ ఈ ర్ పి. ధ్యాగలి వెంకటేశం , సీజీ.వి పద్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి

## -డీఈఓ శారద

**సూర్య, సెంటినరీ కాలనీ**



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి పెద్దపల్లి జిల్లా విద్యాధికారి జి.శారద అన్నారు. శ్రీ సీతారామా సేవా సదన్-మంథని వారి ఆర్థిక సహాయంతో బేగంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల నందు సైన్స్ అండ్ మాథ్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యాధికారి జి.శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచం అంతా ఒక కుగ్రామంగా తయారయిందని, ఎక్కడ ఎం జరిగినా క్షణాల్లో భూమిపై ఉన్న ప్రతి చోటుకు తెలిసిపోతుందన్నారు. ఇదంతా కేవలం సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి జరగడం వలననే అన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండాలని, పాఠ్యశాల్లోని విషయాలన్నీ, ప్రయోగ పూర్వకంగా చేస్తూ అభ్యసన చేస్తే చాలా కాలం పాటు గుర్తుండే అవకాశం ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రయోగాలు చేసి చూపిస్తూ బోధించాలని అన్నారు. శ్రీ సీతా రామా సేవా సదన్ వారికి జిల్లా విద్యా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ పీఎం షైక్, ఎంఈఓ కొమురయ్య, ఏపిపిసి చైర్ పర్సన్ చంద్రకళ, సేవా సదన్ అధ్యక్షుడు హరిబాబు, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల గణపతి, కోశాధికారి అంబరీష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మంథని కి చెందిన సామాజిక రఘోత్తం రెడ్డి, హెడ్ మాస్టర్ శైలజ, ఉపాధ్యాయులు రాంకిషన్ రావు, పద్మజ, గీతారాణి, స్వరూప, మంగ, శ్రీదేవి, పీఈటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

## - ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



అరుణ్ రెడ్డి అన్నపూర్ణ, దంపతులు బుధవారం హైదరాబాదులోని కొంపల్లి కట్ట మైసమ్మ గుడిలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో నాగిరెడ్డి పేట మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.స్వామివారి పడిపూజ మహాత్యంలో పాల్గొనడం ఎంతో సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షా లు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండా లని ఆయన కోరారు.

# కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

**సూర్య, వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని సర్పంచ్ పదవికి ఆశావాహులంతా ఈరోజు నామినేషన్లను వేశారు. వేల్పూర్ మండలంలోని మొత్తం 18 గ్రామాలలో 13 మంది సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. కొన్ని గ్రామాలలో సర్పంచ్ పదవికి నామినేషన్లు వేయలేదు. వార్డు సభ్యులు మండలంలోని మొత్తం 180 ఉండగా 37 నామినేషన్లు మొదటి రోజు వేసినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్లకు ఇంకా రెండు రోజులుగా ఉండటంతో సర్పంచ్ పదవికి ఏ గ్రామంలో ఎందరు పోటీ చేస్తారనేది అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అభ్యర్థులు పెూటరూ ఆశీర్వాదం కోసం గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ప్రసన్నం చేసుకుంటున్నారు. ప్రస్తుతానికి గ్రామాల్లోని సర్పంచ్ పదవికి ఇద్దరు చొప్పున నామినేషన్లను వేశారు. గ్రామాల్లోని ఎన్నికల కోలాహలం కొనసాగుతుంది. విశ్వసనీయ సమాచారం మేరకు కొన్ని గ్రామాలలో వేలంపాట నిర్వహించినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పేరుగాంచిన ఒక గ్రామంలోని 25 లక్షల రూపాయలకు వేలంపాట జరిగినట్టుగా అలాగే కొత్తగా మండలంలో చేరిన ఒక గ్రామంలో 22 లక్షలకు వేలంపాట నిర్వహించినట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే వేలం పాటను నిర్వహించలేదని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తు న్నారు. వేలంపాట ను నిర్వహించినప్పటికీ వేలంపాటలో సర్పంచ్ పదవిని దక్కించుకున్న అభ్యర్థికి అదే గ్రామంలోని ఒక వ్యక్తిని పోటీల్లో ఉంచి ఎన్నికల సమయాన ఓట్లు మొత్తం వేలం పాటలో దక్కించుకున్న వ్యక్తికి వేసే విధంగా నిర్ణయం చేసుకున్నట్లుగా సమాచారం. ఎక్కడ కూడా నామినేషన్ల కోసం ప్రయత్నాలు సాగిస్తున్న వ్యక్తులను అడ్డు చెప్పకుండా నామినేషన్ వేయించి ఉపసంహరణ సమయంలో నామినేషన్ రద్దు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బాల్య వివాహాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని బుధ వారం రోజున స్థానిక హరిజన వాడ పాఠశాల యందు నిర్వహిం చడం జరిగింది.మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే స్కూల్ హరిజనవాడ కామారెడ్డి నందు బాల్య వివాహ్ ముక్త్ భారత్ లో భాగంగా బాల్య వివాహాలు నివారణ చట్టం - 2006 పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ICDS ప్రాజెక్టు శ్రీలత కామారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది దత్తు, వీణా, సవిత, పాల్గొని విద్యార్థులకు బాల్య వివాహాల చట్టపరమైన అంశాలు, ప్రమాదాలు మరియు నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులందరిచేత బాల్య వివాహాల నివారణ కు చెప్పే ప్రతిజ్ఞ చేయించారు.అధికారులు మాట్లాడుతూకామారెడ్డి జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి పౌరుడు ముందుకురావాలని, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత టోల్ ఫ్రీ నంబర్లు - 1098, 100, 112 కు వెంటనే సమాచారం అందించాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నివారణ విభాగం పోలీస్ రాజేందర్, సైబర్ క్రైమ్ ప్రవీణ్ పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు నాకు ఒక్క రూపాయి ఇవ్వండి ఓటు వేయండి

## -సర్పంచ్ అభ్యర్థి కల్లెం భోజన్న

**సూర్య, బాల్కొండ**


బాల్కొండ మండల్ చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ గా కల్లెం భోజన్న నామినేషన్ వేసే ముందు స్థానిక చిట్టాపూర్ గ్రామం లోని డి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూల దండ వేసి అంబేద్కర్ పాదాభివం దనం చేసి ఆ



తర్వాత డిఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వర్ పేట్ లింగన్న కల్లెం భోజన్న కు 1000 రూపాయలు నామినేష వేయడానికి ఇచ్చాడు.అనంతరం భోజన్న నామినేషన్ వేయడం జరిగింది భోజన్న మాట్లాడుతూ నాదగ్గర నామినేషన్ కు కూడా డబ్బులు లేవు కాబట్టి గ్రామం లో నాకు ప్రతీ ఒక్కరూ ఒక్క రూపాయి ఇచ్చి నాకు ఓట్లు వేసి నన్ను గెలిపించాలి అని భోజన్న కోరారు.. అంతే కాకుండా నాకు ఏ రాజకీయ పార్టీ ల మద్దతు అవసరం లేదు.. సర్పంచ్ పదవి రాజకీయ పార్టీ లు నిర్ణయం చేస్తే గెలిచేది కాదు.కనుక సర్పంచ్ పదవి స్వాతంత్రం కాబట్టి ప్రజలు ఓట్లు వేసి గెలిపిచ్చుకొని నాతో పని చేయించుకోవాలి అని భోజన్న కోరారు.

# మందకోడిగా ప్రారంభమైన నామినేషన్ల పర్వం

**సూర్య, హుజురాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత నామినేషన్లు హుజురాబాద్ డివిజన్ లో బుధవారం మందకోడిగా ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ డివిజన్ లో హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలు ఉండగా 6 క్లస్టర్ గా విభజించారు. 6 క్లస్టర్లలో మొదటి రోజు సర్పంచ్ పదవి కోసం 26 నామినేషన్లు 196 వార్డులకు గాను 73 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి తూర్పాటి సునీత తెలిపారు. కాగా సైదాపూర్ మండలంలో 27 గ్రామాలలో సర్పంచ్ పదవి కోసం 27 నామినేషన్లు, 238 వార్డులకు గాను 48 నామినేషన్లు దాఖలయ్యాయి. వీణవంక మండలంలో 26 గ్రామాలు ఉండగా సర్పంచ్ పదవి కోసం 25 నామినేషన్లు, వార్డు సభ్యులకు 44 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇల్లందకుంట మండలంలో 18 గ్రామాలు ఉండగా సర్పంచ్ పదవి కోసం 22 నామినేషన్లు, వార్డు సభ్యుల కోసం 22 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల దాఖలు మొదటి రోజు కావడంతో అభ్యర్థులు నామినేషన్ వేయడానికి కొంత వెనుక... ముందు... ఆలోచిస్తున్నారు. రెండో రోజు గురువారం కన్నా మూడో రోజు శుక్రవారం మంచి రోజు కావడంతో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# హిందువులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

## -బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి

**సూర్య, రామడుగు**



హిందూ దేవాలయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి నగర పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద జంక్షన్ రోడ్డుపై సీఎంపై వ్యతిరేక నినాదాలు ఇస్తూ హిందువులకు ఆరాధ్య దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు క్షమాపణ చెప్పివెంటనే రాజీనామా చేయాలని ధర్నా చేశారు.ఈ సందర్భంగా జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీలకు తొత్తులుగా మారి హిందువులను, హిందూ దేవతలను అవమానించడం హిందూ సమాజం చూస్తుందని తగిన విధంగా రాబోయే కాలంలో హిందువులు బుద్ధి చెబుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి,ఎన్నం ప్రకాష్, వాసు, రాగి సత్యనారాయణ, రెంటాల కేశవరెడ్డి, ఈరెడ్డి తిరుపతి రెడ్డి, రవికుమార్, పర్వతం మల్లేశం, కొంగల రాజిరెడ్డి, సోమశేఖర్, దయ్యాల మల్లేశం, రామచంద్రారెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.